THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

గోలకొండ పత్రిక

Estd 1926 101956 సంపాదకులు: ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No H 92

సంపుటి: 19 సంచిక: 72 ** హైదరాబాదు, శనివారం 19-3-1966 ** 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందారేట్లు

సంవత్సరానికి	రు. 27-00
అర్ధ సంవత్సరానికి	14-00
మూడు నెలలకు	7-00
విడిగా కాపీ	7 పైసలు
ఆదివారం సంచిక	10 పైసలు

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు.

భానాపురం భూస్వామి హత్య

ఖమ్మం, మార్చి 18

ఇక్కడికి సమీపములోగల భానాపురం భూస్వామి కాంగ్రెసు నాయకుడగు పాదిలి వేంకటేశ్వరరావు గత బుధవారము రాత్రి నిద్రపోతుండగా ఎవరో హత్య చేశారు. ఈతని శవము ఆతను పరుండు మంచము పై కలదు. మూడు మార్లు తుపాకితో కాల్చినట్టు గుర్తులు కన్పించాయి. పోలీసు వారు ఈ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పంజాబీ-హర్యానా రాష్ట్రాల నిర్మాణానికి సిఫారసు

విశాఖపట్నం ఆసుపత్రిలో ఈనెల 17 న ఇండియన్ మెడికల్ బోర్డు ప్రత్యేక సాంకేతికోత్సవ వ్రతంగాన్ని ముఖ్యమంత్రి శ్రీబ్రహ్మానందరెడ్డి చేశారు.

లోకసభకు పార్లమెంటరీ కమిటీ నివేదిక సమర్పణ

జనసంఘ నాయకుడు శ్రీవాజపేయీ అసమ్మతి అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 18

భాషాప్రాతిపదికపై ప్రస్తుత పంజాబ్ రాష్ట్రాన్ని పునర్వ్యవస్థీకరించాలని పంజాబీ సుబా వ్యవహారాన్ని పరిశీలించిన పార్లమెంటరీ సంఘం నేడు సిఫార్సు చేసింది.

1957లోని పంజాబ్ ప్రాంతీయ సంఘం ఉత్తర్వులో మొదటి షెడ్యూలులో నిర్ధారింపబడిన పంజాబీ ప్రాంతం ఏకభాషపంజాబ్ రాష్ట్రముగా ఏర్పడుతుంది. పంజాబ్‌లోని హిందీప్రాంతపు కొండ ప్రదేశాలు హిమాచల ప్రదేశ్‌కు సరిహద్దులో ఉన్నందున హిమాచల ప్రదేశ్‌లో కలపాలని కమిటీ తెలిపింది.

పంజాబ్‌లో ఈ రెండు రకాల పునర్విభజనవలనుగురించగా మిగిలిన హిందీ ప్రాంతాలు హరియానా రాష్ట్రము పేరుతో ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు కావాలని పార్లమెంటరీ సంఘం సూచించింది.

పార్లమెంటరీ కమిటీని నేడు కనుక నేడు పార్లమెంటు ఉభయ సభల్లో ప్రవేశపెట్టారు.

జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయీ తన అసమ్మతి నోట్ లో పంజాబ్ విభజనను వ్యతిరేకించారు. ఉద్రేకాలు సడలించి ప్రజలందరి అభిప్రాయం సహకార పూర్వకమైన పరిష్కారం సాధించాలని ఆయన అభిప్రాయ పడ్డారు. ఇందుకు పార్లమెంటరీ సంఘం ప్రయత్నమైనా చేయవలసియున్నదని విచారవ్యక్తపరిచారు.

పంజాబీసుబా ప్రాంతం

పంజాబ్ విభజనద్వారా ఏర్పాటయ్యే పంజాబీసుబాలో ఈ దిగువ ప్రాంతాలుంటాయి-

గురుదాస్‌పూర్, అమృత్‌సర్, భాటిండ్, జలంధర్ హోషియార్, పూర్ ఫెరోజ్‌పూర్, లూధియానా, కపుర్తలా పాటియాలతిల్లాలు. అంబాలా జిల్లాలోని రూపాడ్, మోరిందా, చండీగఢ్ అసెంబ్లీ నియోజకవర్గాలు, జింద్ నియోజకవర్గాలు, నారాయణగఢ్ మినహా నంగూర్ జిల్లా.

పంజాబ్‌లోని హరియానా ప్రాంతంతోపాటు రాజస్థాన్, యు.పి, ఢిల్లీ ప్రాంతాల్లోని హిందీ ప్రాంతాల్ని కూడా కలిపి విశాల హరియానా రాష్ట్రం ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనపట్ల పార్లమెంటరీకమిటీ ఎట్టి అభిప్రాయాలూ వెల్లడించలేదు ఈ వ్యవహారంతన పరిశీలనావధిలోనిది కాదని కమిటీ అభిప్రాయపడింది.

మునుపు ఢిల్లీరాష్ట్రంనుండి విడదీసి పంజాబ్‌లో కలుపబడిన ప్రాంతమే కాకుండా హరియానా ప్రాంతాన్ని తిరిగి ఢిల్లీలో కలుపవచ్చునని కమిటీ సూచించబడింది. ఈసూచనపట్ల కూడా కమిటీ ఇదమర్థమైన సిఫార్సు కావించలేదు కొత్త ఢిల్లీ మున్సిపల్ కమిటీ ప్రాంతాల్ని కేంద్ర ప్రభుత్వాధీనంలో నే ఉంచుకొని మిగతా ఢిల్లీమున్సిపల్ కమిటీ ప్రాంతాల్ని హరియానా ప్రాంతంతో కలిపేవీలున్న దే మో తర్వాత పరిశీలించ వలసిందిగా ప్రభుత్వానికి సూచించబడింది.

పంజాబ్, హిమాచల్‌ప్రదేశ్, హరియానారాష్ట్రాలమధ్య సరిహద్దుబాట్లు అవసరమయ్యేట్లయితే అందుకు నిపుణులకమిటీ ఏర్పాటుచేయాలని పార్లమెంటరీ కమిటీ సూచించింది.

లోకసభ స్పీకర్ సర్దార్ హుకుం సింగ్ అధ్యక్షుడుగా 28 గురు సభ్యులతో ఏర్పాటైన పార్లమెంటరీ కమిటీలో వీరున్నారు:

లోకసభనుండి: డా॥ ఎం.ఎస్.అనే, మణిరాంబాగ్రీ, కౌదరి బ్రహ్మప్రకాశ్, మరేందర్‌నాథ్ ద్వివేది డి ఎస్ గుల్షన్ హేంరాజ్, బిహారీ మహారాజా కర్నీ సింగ్‌జీ, లాహరీసింగ్, ఎస్ ఎస్ మజీదియా, కె.డి.మాలవీయ, హెచ్.ఎస్. బన్సీలాల్, కర్నీసింగ్, మజీదియా, వాజపేయీ, బ్రహ్మప్రకాశ్, శాంతా వశిష్ఠ, దయాభాయి పటేల్.

యజ్ఞదత్త శర్మకు ప్రధాని సందేశం

న్యూఢిల్లీ, మార్చి 18

పంజాబులో ఏర్పడిన హింసాపూర్ణ విద్వేష వాతావరణాన్ని తొలగింపచేయుటకు విరళన దీక్ష మాని తోడ్పడవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి జనసంఘ నాయకుడు శ్రీ యజ్ఞదత్త శర్మకు నేడు సందేశం పంపారు.

శ్రీమతి అనితాగుహచే జయమాల కార్యక్రమం సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 18

సినీతార శ్రీమతి అనితాగుహ ఈ నెల 19 శనివారం సాయంత్రము 6-45 గంటలనుంచి 7-45 గంటలవరకు వివిధభారతి కాలూకు జయమాల కార్యక్రమాన్ని సమర్పిస్తారు. మార్చి 20 వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2-30 గంటలనుంచి 3-30 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని తిరిగి ప్రసారము చేస్తారు.

పంజాబీసుబాపై బి.బి.సి విచిత్ర వ్యాఖ్యానం

న్యూఢిల్లీ, మార్చి 18

హిందూసిక్కువర్గాలను రెచ్చగొట్టి వారిద్దరిమధ్య తీవ్రమైన సంఘర్షణలను రేపే విధ్వంసకారాన్ని బిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ కావించుతున్నది.

పంజాబ్, ఢిల్లీలలో సుబాల్యతిరేక ఉద్యమాలను గూర్చి బి.బి.సి. తన వార్తాప్రసారాలలో అసత్యవార్తల్ని ప్రసారంచేస్తున్నది. తద్వారా ఉద్రిక్తతను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నది.

14, 15 తేదీలలో జరిగిన వార్తాప్రసారాలలో సిక్కుల దుకాణాలను వ్యాపారసంస్థలకార్యాలయాల్ని హిందువులు హిందువుల కాలూకు పాపులను క్రయ. విక్రయశాలలను, సిక్కులు లూటీచేశారన్న కట్టుగాథలు చెప్పబడ్డాయి. అన్నిటికంటే భయాందోళనలు కలిగించే విషయమేమంటే బిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ వారి అసత్యప్రచారాన్ని పాకిస్తాన్ రేడియో యథాతథముగా ప్రసారము చేస్తున్నది.

గత ఆగస్టులో భారత-పాకిస్తాన్‌ల మధ్య జరిగిన సాయుధపోరాటకాలంలో బి బి సి వారు భారత వ్యతిరేక ప్రసారాలుచేసిన విషయం పాఠకులకు విదితమే

(యు.పి.యస్.)

పంజాబ్‌లో 1550 మంది అరెస్టు

అంబాలా, మార్చి 18

జనసంఘం ఆర్యసమాజ్ సంస్థలకు చెందిన దాదాపు 8 వందలమంది నేడు పంజాబు రాష్ట్రపు వివిధ ప్రాంతాలలో అరెస్టుచేయబడినారు.

భారత రక్షణనిబంధనలు రద్దుచేయాలని ఉల్లంఘన చేశారని వీరంతా అరెస్టు చేయబడినారు. నేటి అరెస్టులకలుపుకొని పంజాబ్‌లో ఈఆందోళన సందర్భముగా 1550 మంది అరెస్టుచేయబడినవారు.

ఇండోనేషియా పరిస్థితి

సింగపూర్, మార్చి 18

ఇండోనేషియాకు సైనికప్రధానాధికారి లెఫ్టినెంటు జనరల్ సుహర్తో ఇండోనేషియా ప్రాంతాధికారాన్ని పూర్తిగా సాధించినము చేసుకున్నారని రాజకీయ వర్గాలు తెల్పుతున్నాయి.

ఇండోనేషియా పై వ్యవహారాల విదేశాంగ మంత్రి డా॥ సుబాందియో మూడవ ఉపప్రధాని డా॥ జైనుల్ హస్సాన్ మరో 18 గురు మంత్రులను తమ రక్షణలోకి తీసుకున్నది.

బొగ్గుబండ కూలిపడి ఇద్దరుకార్మికుల మృతి

న్యూఢిల్లీ, మార్చి 18

నిన్న కొత్తగూడెం కార్మికులోని రక్షగనివద్ద 80 అడుగుల పొడవుగల బొగ్గు బండ్ల కూలిపడిన ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. కార్మికులు చనిపోయారు. ప్రమాదకారణం దర్యాప్తు చేయబడుతున్నది.

నిరుద్యోగ పరిస్థితికి గోరు చుట్టు పైరోకటిపోటు

విద్యుచ్ఛక్తి కోతను గురించి కార్మిక మంత్రి శ్రీ గురుమూర్తి వివరణ: కార్మిక పద్దులకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాదు, మార్చి 18

రాష్ట్రంలో ఇప్పుడున్న నిరుద్యోగ పరిస్థితి గోరుచుట్టుపై రోకటిపోటు వలె విద్యుచ్ఛక్తి కోతకూడా తోడైందని నేడు రాష్ట్ర కార్మిక మంత్రి శ్రీ బి-బి- గురుమూర్తి శాసనసభ డిమాండ్లపై రెండు రోజులు జరిగిన చర్చకు జవాబిస్తూ శాసన సభలో తెలిపారు-

కార్మిక, ఉపాధికల్పన, రవాణా శాఖలపద్దు, రోడ్డు రవాణా సంస్థలకు చెందిన పద్దులు మొత్తం 2 కోట్ల రూపాయలపైబడినవి నేడు మంత్రి జవాబు అనంతరం ఆమోదింపబడ్డాయి. అన్ని కోతతీర్మానాలూ వీగిపోయాయి.

విద్యుచ్ఛక్తి కోతవల్ల పరిశ్రమలు చాలాదెబ్బతిన్నాయనీ, కొన్నిమూత బడ్డాయనీ కైగాపాతిక స్థాయీసంఘం పరిస్థితిని సమీక్షించి పరిశ్రమలకు విద్యుచ్ఛక్తి అందుబాటు అయ్యేందుకు జనరేటర్ సెట్లు నడిపించే అవకాశాలు ఆలోచించాలని రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డును కోరిందని మంత్రి శ్రీ గురుమూర్తి చెల్లడించారు.

తమ శాఖ పద్దులపై చర్చ సందర్భంగా లేబర్ డిపార్టుమెంటు, ఆర్.టి.సి లు పనిచేస్తున్న తీరుపై వచ్చిన విమర్శల నాయకులు లేవనెత్తి అవి సంతృప్తికరంగానే పరిష్కరించాయని అన్నారు.

నిన్నటి చర్చ సందర్భంగా స్వతంత్ర పార్టీ సభ్యులు ఒకరు 1967 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు గెలువదని చేసిన జోస్యం శ్రీ గురుమూర్తి ప్రస్తావించి ఇదంతా ఆయన ఆశాపోర్వాయిలన్నారు. రాష్ట్రములో కాంగ్రెసు ప్రభుత్వం ఎంతటి తుఫానునైనా ఎదుర్కొగలదనీ స్వతంత్రపార్టీ వారు తేగల "టీకప్పులో తుఫాను" ఒక తెక్కలోది కాదనీ శ్రీ గురుమూర్తి జవాబిచ్చారు. ఒకవేళ ఎన్నికల ఫలితాలు స్వతంత్ర పార్టీకి పూర్తి తిరుగవచ్చునన్నారు.

లేబర్ డిపార్టుమెంటు సరిగా పని చేయడం లేదన్న ఆరోపణ అన్యాయం అధర్మమైన ఆరోపణ అని మంత్రి వ్యాఖ్యానించారు- లేబర్ శాఖ సాధ్యమైనంత మేరకు పనిచేస్తున్నది- అది రాజ్యాంగబద్ధమైన విధానంప్రకారము పనిచేయాల్సిఉంది- ఏమి చేసినా ఎంత చేసినా గణ్యతకు రాని పని లేబర్ శాఖది. మధ్యవర్తిత్వం ద్వారా ఎన్నో వివాదాల్ని లేబర్ శాఖపరిష్కారం చేసింది. అవేకాకుండా శాంతి భద్రతల పరిరక్షణ సాగించేటట్లు శ్రీ గురుమూర్తి చెప్పారు-

అందరూ అంగీకరించేట్లయితే ఒక పరిశ్రమకు ఒకేయూనియన్ అనేసిద్ధాంతంతోనన్నెట్టి విప్లవపక్షి లేనివిఆయన చెప్పారు. అయినా ఈవ్యవహారము జాతీయస్థాయిలో త్రైపాక్షికస్థాయీ సంఘం చేపట్టడం మంచిదన్నారు.

ప్రకటించి ఉంటే అవసరమైన ఆర్థిక సహాయం కేంద్రంనుండి లభించిఉండేదనీ ప్రభుత్వం ఎంత చెప్పించినా మార్చి 28 న ఎన్. జి. ఓ ల పని మానివేత ఉద్యమం కొనసాగి తీరుతుందని అన్నారు. లేబర్ శాఖవల్ల మేనేజ్‌మెంట్లకు తప్ప కార్మికులకు ఏమీ ప్రయోజనం లేదని శ్రీ పూలా సుబ్బయ్య (కమ్యూ) అన్నారు. ఆర్.టి.సి. అన్ని కొత్తబస్సుల్ని నగరంలోనే ప్రవేశపెడుతున్నదని శ్రీ హనుమంతరావు గోపాలకృష్ణయ్య ఫిర్యాదు చేశారు. రోడ్లను సక్రమ స్థితిలో ఉంచకుండా శకటాలపై పన్నువసూలు చేసే హక్కును శ్రీ రామతీర్థరావు దేశపాండే (స్వతంత్ర) సవాలు చేశారు.

పంజాబీ ఆందోళనకు 14గురి బలి

పోలీసు కాల్పులవల్ల 9 మంది ఇతర కారణాలవల్ల 5గురు

అంబాలా, మార్చి 18

లూధియానా సివిల్ ఆస్పత్రిలో నేటి ఉదయం మరణించిన జాబ్నాకు కలుపుకొని పంజాబీ సూబా ఉద్యమ సందర్భంగా ఇప్పటివరకు మరణించిన వారిసంఖ్య 14.

ఈ14గురిలో తొమ్మిదిమందిపోలీసు కాల్పులవల్ల మృతిచెందినవారు వీరిలో నలుగురు అంధర్ ఇద్దరులూధియానా కాంగ్రెసువారు ఎమ్మెల్యేలలో ఉన్నారేని చొప్పున ఉన్నారు. పానిపత్‌లో ఒక దుకాణానికి దుండగులు నిప్పంటించి ముగ్గురు కాంగ్రెస్‌వారులను సజీవముగా దహనం చేశారు-జామ్నగర్ జాంబు సమాదవళాత్తు ప్రజలు ఒక లూధియానా పోలీసు కానిస్టేబుల్ మరణించాడు- విద్యుచ్ఛక్తి తీగెను సమాదవళాత్తు తగిలి మెడికల్ రిప్రజెంటేటివ్ బన్సీలాల్ ఖన్నా మరణించాడు-

4వ ప్రణాళిక కాలంలో 30 వైద్య కళాశాలల స్థాపన

ఆరోగ్య మంత్రిత్వశాఖ సంప్రదింపుల సంఘము సమావేశంలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

చతుర్థ పంచవర్ష ప్రణాళికాకాలములో రాష్ట్రరంగంలో 25 వైద్య కళాశాలలనూ, కేంద్ర రంగంలో 5 వైద్యకళాశాలలనూ మొత్తం మరో 30 వైద్య కళాశాలలను వెలకొల్పాలని ప్రతిపాదించబడింది. కేంద్ర రంగంలోని వైద్యకళాశాలలను ప్రాంతీయ వైద్య కళాశాలలుగా వ్యవహరిస్తారు.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖకు చెందిన పార్లమెంటు సభ్యుల యిష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘం సమావేశములో పై సమాచారం తెలియజేయబడింది. ఈవారాంతపు ఉదయం యిక్కడ జరిగిన ఈ సమావేశానికి కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణశాఖామంత్రి, డాక్టరు సుశీలా నయ్యర్ అధ్యక్షత వహించారు.

తృతీయ ప్రణాళికా కాలంలో కొత్తగా 25 వైద్యకళాశాలలు వెలకొల్పబడ్డాయి. ఇప్పుడు దేశంలో 87 వైద్యకళాశాలలున్నాయి మరో రెండు వైద్యకళాశాలలు ఉత్తరప్రదేశ్‌లో ఒకటి హిమాచల్ ప్రదేశ్‌లో ఒకటి వెలకొల్పబడనున్నాయి.

వైద్య చికిత్సా రంగంలో పోస్టు గ్రాడ్యుయేట్ శిక్షణ సౌకర్యాలను పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది-

కుటుంబ నియంత్రణ కార్యక్రమం అనుకున్నట్లు జరుగుతున్న తీరునుగురించి యీ సమావేశంలో స్థూలముగాచర్చ జరిగింది. ఈవధకాన్ని అమలు జరుపడములో సంతాన నిరోధక సూత్రాలకు బదులు "లూప్" అను వాడుక చేయడంలోగల ప్రయోజనాలను కేంద్ర మంత్రి యీ సమావేశంలో వివరించినట్లు తెలుపోంది.

ఔషధాల దిగుమతులు హెచ్చుపాకేశంలో వాటి ధరలు దాదాపు మాటికి నూరు వంతులు పెరిగాయని యీ సంఘసభ్యులు మంత్రికి తెలియజేశారు. ఈవిషయమయి దర్యాప్తు చేయగిలవని మంత్రి వాగ్దానంచేసినట్లు తెలుస్తుంది-

గ్రామీణ విద్యాసంస్థల పునరేర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 18

గ్రామీణ ప్రాంతాలలో ఉన్నత విద్యా విషయాలను పరిశీలించే జాతీయ సమితి ఇంతకు ముందు చేసిన సిఫార్సుల దృష్ట్యానూ, విశ్వవిద్యాలయాల అర్థిక సహాయ సంస్థ ఇచ్చిన సలహాల దృష్ట్యానూ గ్రామీణ ప్రాంతాలలోనివిద్యాసంస్థలనుపునరేర్పాటు చేసే విషయాన్ని జాతీయసమితి, దాని శాఖలూకు వచ్చే సమావేశములో చేర్చిస్తుంది. ఈసమావేశము ఈనెల 19వ తేదీన న్యూఢిల్లీలోజరుగుతుంది. కేంద్ర విద్యాశాఖామంత్రి శ్రీఎం.సి.చాగ్లా, ఈ సమావేశానికి అధ్యక్షత వహిస్తారు.

రేడియో, సమాచారశాఖ విభాగాలు

నిర్వాహణపై సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 18

రేడియో సమాచారశాఖ మంత్రి శ్రీరాజ్‌బహదూర్ ఇక్కడ ఏర్పాటు చేసిన ఒక సమావేశములో ఈశాఖ శాఖలూకు వివిధ విభాగాలు ఎలా నిర్వహింపబడుతున్నదీ సమీక్షించి వివిధ కార్యక్రమాలపై ప్రచారము మరింత కట్టుదిట్టముగా జరగడానికి వివిధ విభాగాల కృషిని సమన్వయ పరచడానికి వచ్చిన సూచనలపై చర్చలు జరిపారు. యీ సమావేశానికి హాజరైన అధికార సభ్యులలో శ్రీ ఫ్రాంక్ మొరేస్, శ్రీ రమేశ్ థాపర్, శ్రీ చంచల్ సర్కార్, శ్రీ కోగ్ చటర్జీ ప్రభృతులు కూడా ఉన్నారు. ప్రజాస్వామ్యము, మతాతీత దృక్పథం, సామ్యవాదము, జాతీయ స్వాతంత్ర్యము వంటి ముఖ్యవిషయాలకు సంబంధించిన పాతిపదిక సిద్ధాంతాలను గురించి ప్రజలకు సువిదితము చెయ్యడమే ఈ విభాగాల ప్రచారానికి లక్ష్యమని శ్రీరాజ్‌బహదూర్ తెలియజేశారు. ప్రభుత్వములో లేని ఇతర ప్రజానాయకుల అభిప్రాయాలు ప్రభుత్వము ఎప్పటికప్పుడు తెలుసుకొనడం అవసరమని, వివిధ ప్రచార విభాగాలకు ప్రభుత్వము ఆయాసమయాలలో ఉన్నత స్థాయిలో సలహాలు ఇచ్చి మార్గదర్శకత్వం వహించాలనీ, వివిధ విభాగాల కృషిని సమన్వయ పరచాలని పంచాలు సభ్యులు అభిప్రాయపడ్డారు.

జయంతి షిప్పింగ్ కంపెనీ వ్యవహారాలదర్యాప్తు

న్యూఢిల్లీ, మార్చి 18

జయంతి షిప్పింగ్ కంపెనీపైగల కొన్ని ఆరోపణల దర్యాప్తునకు ప్రభుత్వము ఒక కమిటీని వేయనిర్ణయించినదని రవాణా పౌర విమానయాన మంత్రి శ్రీ సంజీవరెడ్డి పేరు రాజ్యసభలో ప్రకటించారు.

రోడ్ ట్రాన్స్‌పోర్టు పరిశ్రమకు వేజ్ బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 18

రోడ్ ట్రాన్స్‌పోర్టు పరిశ్రమకయి వేజ్‌బోర్డు నిర్మాణానికి ప్రభుత్వము ఆలోచిస్తున్నదని, నేడు రాజ్యసభలో కార్మిక మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ తెలిపారు.

నర్మదా నదీ ప్రాజెక్టు

కలిగే ప్రయోజనాలను వినియోగించుకోవాలని మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 18

నర్మదా నదీ ప్రాజెక్టువల్ల కలిగే ప్రయోజనాలను, అందుకు సంబంధించిన అన్నివర్గాల సహకారముతో, అందరూ వినియోగించుకోడానికి కృషి చేయాలని కేంద్ర ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్, తమ మంత్రిత్వశాఖ పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘము సమావేశములో నేడు ఇక్కడ చెల్లడించారు.

ఇష్టాగోష్ఠి సంఘము నివేదికపై మధ్యప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ ప్రభుత్వాల అభిప్రాయాలు అందాయనీ మహారాష్ట్ర ప్రభుత్వము తమ అభిప్రాయాలను రెండు, మూడు రోజులలో పంపగలదనీ శ్రీ ఫకరుద్దీన్ అలీ అహమ్మద్ చెప్పారు.

రాష్ట్రానికి కనీసము ఒకటిచొప్పున గ్రామ విద్యుచ్ఛక్తి సరఫరా సహకార సంఘాలను నెలకొల్పనున్నారనీ, ఈ పథకము నిర్వహణలో అమెరికన్ ప్రతినిధులు సహాయ పడగలరనీ సహాయ మంత్రి డా॥ కె.యల్. రావు తెలియజేశారు. గ్రామాలలో విద్యుచ్ఛక్తి సౌకర్యాల కల్పనకు, ఆర్థిక పరిమితులకులోబడి, కృషి సత్వరముగా జరుగగలదనికూడ డా॥ రావు చెప్పారు.

కాలువలో నీరు లేకపోయినప్పుడు లేక వర్షాకాలములో కాలువలోని నీరు వ్యవసాయ కలాపాలకు అవసరము లేనప్పుడూ, నీటివాడకము విషయములో కనీస పరిమితిని గురించి ప్రభుత్వము పట్టుపట్టదనీ, 1965 మార్చి నాటికి 4 లక్షల విద్యుచ్ఛక్తి పంపులు ఏర్పాటు చేయడము జరిగిందనీ, యీ వెలాఖరుకు మరో 81వేల విద్యుచ్ఛక్తి పంపులు నెలకొల్పడము జరుగుతుందనీ డా॥ రావు తెలియజేశారు కిందటి ఆర్థిక సంవత్సరము ఆఖరుకు 48,016 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు కల్పించడము జరిగిందనీ, కృషి యత్నాలకాలానికి విద్యుచ్ఛక్తి సౌకర్యాలుగల గ్రామాల సంఖ్య 54,787 కు పెరుగ గలదనీ, అంటే లక్షాన్ని మించి 7800 గ్రామాలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలు లభిస్తాయని డా॥ రావు చెల్లడించారు.

గ్రామ విద్యుచ్ఛక్తి సౌకర్యాల కల్పన విషయములో ఈమంత్రిత్వశాఖ గత రెండేళ్ళలో ప్రశంసనీయమైన కృషిని నిర్వహించినదని పలువురు సభ్యులు అన్నారు

విశ్వవిద్యాలయాలు ముద్రణాలయాలు

గ్రాంట్లు సంఘం ధన సహాయం

న్యూఢిల్లీ, మార్చి 18

విశ్వవిద్యాలయాలు ముద్రణాలయాలను నెలకొల్పుటకోడానికి లేకపున్న వాటిని అభివృద్ధిచేయడానికి విశ్వవిద్యాలయాల గ్రాంట్లు సంఘం 1965-66లో రు. 9,84,658,87 లను గ్రాంటుగా యిచ్చిందని కేంద్రవిద్యామంత్రి శ్రీ యం.సి. చాగ్లా యిటీవల రాజ్యసభలో శ్రీబి.యస్. కార్గవా ప్రశ్నకిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

ముద్రణాలయాలులేని విశ్వవిద్యాలయాలకు యీవిషయంలో ముందు ప్రాధాన్యం యివ్వడము జరుగుతున్నదనీ, ప్రస్తుతంవున్న ముద్రణాలయాలు సరిగా పనిచేయనిసందర్భాలలో, వాటిని చక్కబరచడానికి ఆర్థికసహాయంకూడా యివ్వడం జరుగుతున్నదనీ శ్రీచాగ్లా చెప్పారు.

అందుకయ్యేవ్యయంలో మూడింట ఒకవంతు ఆ విశ్వవిద్యాలయము సమకూర్చుకోవాలనీ, మిగిలిన రెండువంతుల మొత్తం రు. 1,21,[illegible]00 లకు మించకుండా, గ్రాంట్ల సంఘం ఇవ్వగలదనీ ముద్రణాలయాలనిర్వహణ నిర్మాణీకయ్యే ఖర్చు విశ్వవిద్యాలయాలకు భరించాలనికూడా శ్రీచాగ్లా చెప్పారు.

బొంబాయి హైకోర్టుకు అదనపు న్యాయమూర్తి

మా ఢిల్లీ, మార్చి 18

బొంబాయి హైకోర్టు అదనపు జడ్జిగా రెండు సంవత్సరాలకొరకు రాష్ట్రపతి థిక్ దేవ్ ఛాండోవాల్‌ను నియమించారు.

సూచన

ఇప్ప పువ్వు సేకరణ గురించి

నిజామాబాద్ జిల్లాలో ఇప్పపువ్వు (మోహ్వా) సేకరించి, కామారెడ్డి గవర్నమెంటు డిస్టిలరీకి సప్లయి చేయుటకు, మా పేర పెండరు మంజూరు అయినది. గావున పై జిల్లాలో చన్ పై చేయించుటకు మొజావారీ, అర్కాటువారీ, తాలూకావారీ, పర్చాసుమీద చేయువారు యీ దిగువ అడ్రసుకు వచ్చి మాట్లాడవలెను. చన్ పై చేయించుటకు అనుమతి ఇవ్వబడును. ప్రస్తుతం పంట కాసున్నది. నీళ్లు పారంత మగుచున్నది. యీ దిగువ వారితో అర్థంటుగా కలువవలెను.

కల్లా సూర్యనారాయణ
ఉస్మాన్ గంజ్, హైదరాబాద్.

దినాంక 20-3-66 ఆదివారం ఉ॥ 10.00 కు

గొప్ప వేలం అమ్మకం

(1) ఉపయోగించిన స్టీల్ ఫర్నిచర్ బొంబాయి తయారీ మరియు ప్రముఖ వస్తువులకు చెందిన గృహోపకర వస్తువులు.

(2) నిజామ్ ప్రయివేటు ఎస్టేట్ పరాన్ జాబాకు చెందిన టెంట్స్, కాటన్ డ్యూరీ రెండవ ఇన్‌స్టాల్‌మెంట్.

(3) రంగూన్ చెక్‌వుడ్ దూలములు, వాసములు, పలువులు, కిటికీలు కరుగెకెడి జంక్ పీట్స్ లగేజ్‌గార్డర్స్ విస్తరించబడిన తనవు నిర్మాణ పనుపులు రెండవ ఇన్‌స్టాల్‌మెంట్ 19-3-66 శనివారమునకు ఒక రోజు ముందు తనిఖీ గలదు.

కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్
ఫోన్: 44111

అలిండియా రేడియో

కడప (ఆం. ప్ర)

మెకానిక్ జాతీయాలిక పనికి పెడ్యూల్డు తరగతి అభ్యర్థుల నుండి దరఖాస్తులుకోరబడుచున్నవి. వేతనం: రు. 180-5-175-ఇబి-6-205 మరియు మామూలు అలౌన్సులు కనీస యోగ్యతలు: దిగువ సూచించిన ఏ ఒక్కదానిలోనైన ప్రముఖ వర్క్‌షాపులో కనీసం 2 సం॥ అనుభవంతో కైర్‌మన్ మెకానిక్ లేదా ఎంప్లాయిస్ లేదా ఫిట్టర్ మెకానిక్‌కు గుర్తించబడిన ఇన్‌స్టిట్యూషన్‌నుండి డిప్లొమా లేదా శాంపిలెన్సీ సర్టిఫికెట్ కలిగి యుండవలెను. (1) లేథ్‌వర్క్ (2) వడ్రంగము, (3) ఎలక్ట్రిక్ వైరింగ్ బోర్డింగ్ (4) ఫిట్టింగ్ అండ్ ప్లంబింగ్ (5) టర్‌కండిషనింగ్ ప్లాంట్లు (6) ఇంటర్నల్ కంబస్టన్ ఇంజన్లు లేదా పైన పేర్కొన్న వాటిలో రెండు లేక అంతకన్న ఎక్కువ వాటిలో 5 సం॥ వని అనుభవపు వైపుణ్యం వయస్సు: నియామకం సమయమునకు 18-27 సం॥ మధ్య వయస్సు. షెడ్యూల్డు తరగతి అభ్యర్థుల విషయములో 5 సం॥ సడలింపుగలదు. ప్రభుత్వ శాఖాలయములు లేక ఇతర నిర్వహణలో పనిచేసే అభ్యర్థులు తమ దరఖాస్తులు అధికార్ల ద్వారా పంపవలెను.

దరఖాస్తులలో పేరు, అడ్రసు, వయస్సు, కులము (గెజిటెడ్ ఆఫీసర్, షెడ్యూల్డు తరగతి అసోసియేషన్ చే సర్టిఫై చేయబడి) విద్యాయోగ్యతలు ఇతర అనుభవముల వేరొక్కటి చెప్పి మోనియల్ కాపీ ఇతవరకూ తరగతి 30-3-66 వరకు కడప: ఆలిండియా రేడియో, స్టేషన్ ఇంజనీర్‌కు అందజేయవలెను.

DA-24(199)/66

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీలా విషయాలు

హైదరాబాదు మార్చి 18

ఈమధ్య ఫిబ్రవరినెలలో మూడు ప్రైవేటు కంపెనీలు, మొత్తం పదిలక్షల రూపాయలు మూలధనంతో ఈ రాష్ట్రములో నమోదు చేయబడినాయి. లాభాలు ఆర్జించటానికి ఉద్దేశించబడనట్టి ఒక కంపెనీ ఈనెలలో మూసివేయబడింది. ఒక ప్రైవేటు కంపెనీ పేరును "శ్రీ బాలాజీ ట్రాన్స్‌పోర్టు ప్రైవేటు లిమిటెడ్" నుంచి "శ్రీ పద్మ ట్రాన్సుపోర్టు ప్రైవేటు లిమిటెడ్"గా మార్చారు. "ప్రసాద్ ఆర్టు పిక్చర్సు ప్రైవేటు లిమిటెడ్" అన్న ప్రైవేటు కంపెనిని మద్రాసు రాష్ట్రంనుంచి ఈ రాష్ట్రానికి మార్చారు.

కంపెనీలు వార్షిక నివేదికలను, ఆయవ్యయాల పట్టికను పంపనందుకు ఆకంపెనీలపైనా, వాటి కాలూకు అధికారులపైనా ఈఫిబ్రవరి నెలలో బాలుగు కేసులు కోర్టులో దాఖలు చేయబడినాయి. తప్పుచేసిన ఒక కంపెనీ, దాని కాలూకు అధికార్లపై పెట్టబడిన రెండు కేసులలో కోర్టు తీర్పుచెప్పింది. ఈ కేసులలో 1,104 రూపాయలు జుల్మానా విధించబడింది.

ఆంధ్రప్రదేశ్ లో పారిశ్రామిక సంస్థలు

హైదరాబాదు, మార్చి 18

ఆంధ్రప్రదేశ్ రోడ్ రవాణా సంస్థ ఈగిరువ వేళలకు మహబూబునగర్-గద్వాలల మధ్య అదనపు బస్సు సర్వీసు నిరవధికాన్నారు:

బస్సు మహబూబునగర్ లో సాయంత్రం 8-20 లకు బయలుదేరి కొత్తకోట పెబ్బేరులమీదుగా రాత్రి 7-20 లకు గద్వాల చేరుతుంది- తిరుగు ప్రయాణంలో గద్వాలలో ఉదయం 5 గంటలకు బైలుదేరే బస్సు మహబూబునగరుకు 9 గంటలకు చేరుతుంది-

---

నమ్మగంగా గాంధీజీ రేడియో ఆత్మకథ

జయంతి శతాబ్ది సంవత్సరంలో ప్రతి శుక్రవారం ప్రసారం చేయడానికి తలంపు

న్యూఢిల్లీ, మార్చి 18

1968-69లో గాంధీజీ శతజయంతి ఉత్సవ సంవత్సరంలో ప్రతి శుక్రవారమూ ప్రసారంచేయడానికి 52 భాగాలలో మహాత్మాగాంధీ రేడియో ఆత్మకథను నమ్మగంగా ఆలిండియా రేడియో తయారు చేయించదలుస్తున్నది.

సమాచార ప్రసారశాఖ 1965-66 నివేదికలో ఈ విషయం తెలియజేయబడింది.

మహాత్ముని అనుయాయులు, అనుచరుల నుండి ఆయన జీవిత స్మృతులను ఇప్పటికే ఆలిండియా రేడియో 100 గంటల మేరకు సేకరించి ఉంచింది.

భారత జాతి పిత ఉపన్యాసాలు సూక్తులు మున్నగునవి ఆలిండియా రేడియో ఆధీనంలో ఇప్పుడు 51 గంటల మేరకు సిద్ధంగా ఉన్నాయి.

బొకారో కర్మాగారంపై ప్లానింగ్ కమిషన్ చర్చలు

వ్యయం తగ్గింపును సూచించిన నివేదిక పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 18

బొకారో ప్రాజెక్టు గురించి ఇనుము-ఉక్కు మంత్రిత్వ శాఖకు ప్లానింగు కమిషన్‌కు మధ్య నిన్న చర్చలు జరిపారు.

బొకారో ప్రాజెక్టు ఖర్చు తగ్గింపును గురించి అంతరమంత్రిత్వ సంఘం అందజేసిన నివేదికను నిన్నటి సమావేశంలో చర్చించారని తెలుస్తున్నది. ఈ అంతర మంత్రిత్వ సంఘం బొకారో ప్రాజెక్టు వ్యయం 75 కోట్ల వరకూ తగ్గించాలని సిఫారసు చేసింది.

సోవియట్ నిపుణులు అందజేసిన ప్రాజెక్టు నివేదిక ప్రకారం బొకారో ఉక్కు కర్మాగారం నాలుగుమిలియన్ టన్నుల ఉత్పత్తికి రెండు దశల్లో నిర్మాణమౌతుంది. మొదటి దశలో 1.7 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అయేట్లు నిర్మాణం జరుపుతారు- ఈ ప్రాజెక్టు రెండు దశలకూ కలిపి 770 కోట్ల వ్యయం అంచనా వేశారు- ఇందులో యంత్రాలు తదితర పరికరాల వ్యయమే 322 కోట్లు ఉంటుంది-

నిన్నటి సమావేశంలో ఎట్టి నిర్ణయమూ గైకొనబడలేదు-

బ్రిటన్ విశ్వవిద్యాలయం ఇచ్చేడిగ్రీలకు ప్రభుత్వంగుర్తింపు

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర ప్రభుత్వం కిందగల వివిధ ఉద్యోగాలలో అభ్యర్థులను చేర్చుకొనే నిమిత్తం వేపాల్ రాజధాని భాట్మండులోని బ్రిటన్ విశ్వవిద్యాలయం ఇచ్చే డిగ్రీలు, డిప్లొమాలను భారతీయ విశ్వవిద్యాలయాలు ఇచ్చే డిగ్రీలతో, డిప్లొమాలతో సమానమైనవిగా గుర్తించాలని ప్రభుత్వం నిర్ణయించింది- 1970 డిసెంబరు 31వ తేదీవరకు ఈ గుర్తింపు కొనసాగుతుంది- యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్‌తో సంప్రదించినమీదట ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నది.

మార్చి 22వ ప్రభుత్వ సిబ్బంది ప్రదర్శనలు

హైదరాబాదు, మార్చి 18

నాన్ గెజిటెడ్ ఉద్యోగులు, రాష్ట్రంలోని ఇతర ప్రభుత్వ సిబ్బంది మార్చి 28వ వరి మానివేత దినం జరుపడానికి ముందు మార్చి 22వ నమితి స్థాయి నుండి రాజధానిస్థాయివరకూ రాష్ట్ర వ్యాప్తంగా ఊరేగింపులు నిర్వహించబడుతాయి.

రాష్ట్రసిబ్బంది యూనియన్ల సంయుక్త కార్యనిర్వాహక సంఘం కన్వీనరు శ్రీ శ్రీరాములు ఈవిషయం ఒక పత్రికలో తెలియజేశారు.

ఖారీ ఇంజనీరింగ్ పరికరాల సంస్థకు కోటి 83 లక్షలు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 18

1965 మార్చి ఆఖరు నాటికి ఖారీ ఇంజనీరింగు పరికరాలసంస్థకు మొత్తం రు. 18822068లు నష్టం వచ్చింది. అయితే ఈసంస్థ 1970-71లోకూడా నష్టములు వెళ్ళదీస్తుందని ఆశించబడుతున్నట్లు పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య రాజ్యసభలో వ్యక్తం చేశారు.

ఖారీ ఇంజనీరింగు పరికరాలసంస్థకు సంభవించినష్టం నిర్మాణకాలములోనే నని ప్రతిపక్షశ్రేణి శ్రీ నంజీవయ్యఅన్నారు.

అధునాతనమైన సుస్థిత యంత్ర పరికరాలుతయారుచేయడానికిహిందూస్తాన్ యంత్ర పరికరాలసంస్థ అమెరికా, జపాన్లోని కొన్ని సంస్థలతో కలసి పనిచేయడానికి సంప్రదింపులు సాగిస్తున్నట్లుకూడా ఆయన చెప్పారు.

మహబూబునగర్-గద్వాలల మధ్య అదనపుబస్సు సర్వీసు

హైదరాబాదు, మార్చి 18

ఆంధ్రప్రదేశ్ రోడ్‌రవాణా సంస్థ ఈగిరువ వేళలకు మహబూబునగర్-గద్వాలల మధ్య అదనపు సర్వీసును నిరవధికాన్నారు:

బస్సు మహబూబునగర్ లో సాయంత్రం 8-20 లకు బయలుదేరి కొత్తకోట పెబ్బేరులమీదుగా రాత్రి 7-20 లకు గద్వాల చేరుతుంది- తిరుగు ప్రయాణంలో గద్వాలలో ఉదయం 5 గంటలకు బైలుదేరే బస్సు మహబూబునగరుకు 9 గంటలకు చేరుతుంది-

---

ప్రధాని కారుకు ప్రాధాన్యం ఇచ్చిన సంఘటన

లోకసభలో హక్కుల తీర్మానానికి నిరాకరణ

న్యూఢిల్లీ, మార్చి 18

కొన్ని దినాలక్రితం ఒక పోలీస్ కానిస్టేబిల్ ప్రధాన మంత్రి కారును ముందుపోనివ్వడానికై డా॥ రామ మనోహర్ లోహియా ప్రయాణము చేస్తున్న టాక్సీని రోడ్డుమీద నిలిపివేసిన సంఘటనపయి నిన్న లోకసభలో ఎస్.ఎస్.పి. సభ్యుడు శ్రీ రాజేశ్వర యాదవ్ ప్రతిపాదించిన హక్కుల తీర్మానాన్ని డిప్యూటీ స్పీకర్ శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తిరావు తోసివుచ్చారు

డా॥ లోహియాను అటకాయించే ఉద్దేశం కానిస్టేబిల్ కులేదని విచారించగా తెలిసినట్లు డిప్యూటీ స్పీకర్ తెలియజేశారు. అసలు పార్లమెంటు సభ్యులపేర్లు పోలీసుఅధికారులు, ఇతర ఉద్యోగులు చూపుతున్న ప్రవర్తనపై డా॥ ఎల్. ఎమ్ సింఘ్వీ మున్నగు సభ్యులు ఫిర్యాదుచేసి ఇటువంటి పద్ధతులు నిరోధింపబడాలన్నారు ప్రధాని పట్ల తామూతా ఉన్నతమైన గౌరవం కలిగినవారమేనని ప్రధాని నిమిత్తం రక్షణ పర్యాట్లను తాము వ్యతిరేకించబోమనీ అంతమాత్రాన పాతకాలపు సామ్రాజ్యవాద పాలనా పద్ధతులు అనుసరించడానికి సమ్మతికాదనీ ప్రొ॥ హీరేన్ ముఖర్జీ తెలిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ తనకు ఆడంబరంపట్ల మక్కువ దాతనంపట్లవ్యతిరేకత గతంగా ప్రత్యేక పర్యాట్లపట్ల మోజులేదనీ కాని భారత ప్రధాని పదవికి ఒక ప్రత్యేకతపాటించడము అవసరమనీ అన్నారు. ఇదిఒక్కతనకోసమేకాదనీ అందరు ప్రధానులకూ వర్తించాలనీ శ్రీమతి ఇందిరాగాంధి చెప్పారు. కొన్ని దేశాల్లో ప్రధానికి ప్రత్యేక పర్యాట్లేమీ అరుగనిమాటవాస్తవమే. కానిబహుదేశాల్లో ఎస్కార్టులు, పైలెట్లు మున్నగు ప్రత్యేక పర్యాట్లు కల్పిస్తారనీ ఆమె పేర్కొన్నారు. పార్లమెంటు సభ్యులపట్ల అధికారులు అమర్యాదగా ప్రవర్తించరాదని తామూ అంగీకరిస్తానని ఆమె అన్నారు ప్రధాని కారుకు ప్రాధాన్యం ఇచ్చే పద్ధతి మిగతా మంత్రుల కార్లకు వర్తించదని కూడా ఆమె తెలిపారు.

అనంతరం డిప్యూటీ స్పీకర్ హక్కుల తీర్మానాన్ని నిరాకరించారు. దాని పయి శ్రీరాజేశ్వర యాదవ్ మరి ఇద్దరు పి-ఎస్-పి- సభ్యులు సభనుండి వెళ్ళిపోయారు.

కాపీలు కొట్టనీయని టీచర్లపై కసి

విద్యార్థులు చుట్టుముట్టి నిరాకొట్టి దుర్భాషలాడిన సంఘటన

కర్నూలు, మార్చి 18

ఇక్కడికి 82 మైళ్ళ దూరానగల ప్రభోదావంలోని కన్యకాపరమేశ్వరి హైస్కూల్‌లో జరుగుతున్న ఎస్-ఎస్-ఎల్-సి- పరీక్షలకు హాజరవుతున్న కొందరు విద్యార్థులు నిన్న నలుగురు మాస్టర్లను చుట్టుముట్టి వారిమీద నిరాకెదజల్లినట్లు నేడిక్కడికి అందిన అధికార వర్తమానంవల్ల తెలుస్తున్నది-

పరీక్షలకు సూపవయిజర్లుగా వెళ్ళిన ఆ నల్గురు ఉపాధ్యాయులు కర్నూల్ నుండి వెళ్ళారు- వారు చాలా నిక్కచ్చిగా ఉండి విద్యార్థులు తప్పుడు పథాలు తొక్కడానికి వీలు మాత్రము అవకాశమివ్వలేదని తెలుస్తున్నది- ఇందుకు నిరసనగా విద్యార్థులు నిన్నటి పరీక్షల అనంతరం ఆఉపాధ్యాయులను పాఠశాల గేటు వద్ద కలుసుకొని వారి వెంట బస్సుస్టాండు వరకూ వెళ్ళి వారి మీద నిరా చిమ్మి దుర్భాషలాడారట-

ఈ విషయం డి-ఇ-ఓకు తెలుపబడినది- ఆయన పోలీసు దర్యాప్తుకు నివేదించారు-

నేటి నుండి ఇక్కడ పరీక్షల వద్ద పోలీసు కావలా ఏర్పాటు చేయడానికి ఆదేశాలివ్వబడ్డాయి.

ఉత్తరప్రదేశ్‌లో పాదరక్షల ఫ్యాక్టరీ

పటా రెండుకోట్లు విదేశీమారక ప్రదేశం లభించే పథకం

న్యూఢిల్లీ, మార్చి 18

విదేశాలవారి అభిరుచులకు అనువుగా పాదరక్షలు, బూట్లు తయారుచేసి ఎగుమతిచేయడానికి వీలుగా ఉత్తరప్రదేశ్ లో యంత్రాలతో బూట్లు తయారుచేసే కర్మాగారం ఏర్పాటవుతున్నట్లు రాజ్యసభలో వాణిజ్యమంత్రి శ్రీ మనూభాయి షా వెల్లడించారు.

స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషన్ వారికి లనలో ఉన్న ఈపథకంకోసం 87 లక్షలు పెట్టుబడి కావాలి. రెండేళ్ళలో ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభిస్తుంది. పటా 2 కోట్ల రూపాయల విదేశీ మారక ద్రవ్యం ఈ ఫ్యాక్టరీవల్ల లభిస్తుందని శ్రీ మనూభాయి షా తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రెస్ ఉద్యోగుల యూనియన్ ఈనెల 18న ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాన్ని రాష్ట్ర సమాచార కార్మిక శాఖల మంత్రి శ్రీ వి. వి. గురుమూర్తి ప్రారంభించారు.

హిందీ సంస్కృత నిఘంటువు

సంస్కృత భాషా విద్వాంసానికి ప్రభుత్వ ప్రోత్సాహం

న్యూఢిల్లీ, మార్చి 18

కేంద్ర విద్యాశాఖ ఉప మంత్రి శ్రీ భక్త దర్శన్, నిన్న ఇక్కడ సంస్కృతం - హిందీ నిఘంటువును ఆవిష్కరించారు. విద్యార్థుల కోసం ఆప్టే రచించిన సంస్కృతం - ఇంగ్లీషు, ఇంగ్లీషు - సంస్కృతం నిఘంటువులకు యిది అనువాదం. మెస్సర్స్ మోతీలాల్ బనారస్‌దాస్ కంపెనీవారుదీనిని ప్రచురించారు. ఈ నిఘంటువు తక్కువ ధరకు లభించడానికి 8,000 ప్రతులను ముద్రించే నిమిత్తం భారత ప్రభుత్వం 50,000 రూపాయలను ప్రచురణకర్తలకు సబ్సిడీ కింద ఇచ్చింది. ఫలితంగా ఈ నిఘంటువు అమ్మకంధర 68 రూపాయలనుంచి 10 రూపాయలకు తగ్గించడం జరిగింది.

ఈ నిఘంటువులో, మూల నిఘంటువులోని అన్ని పదాలకు తోడు, మరో 10 వేల పదాలను చేర్చారు. పైన పేర్కొన్న రెండు మూల నిఘంటువులయొక్క 10 వేల ప్రతులు ముద్రించడానికి భారత ప్రభుత్వము యిచ్చే ప్రచురణ సంస్థకు 1962 లో సబ్సిడీ యివ్వడం జరిగింది. ఫలితంగా పై నిఘంటువుల ధరలను వరుసగా 20 రూపాయల నుంచి 6 రూపాయలకు, 12 రూపాయలనుంచి 4 రూపాయలకు తగ్గించడానికి వీలైంది. మూల నిఘంటువుల ప్రతులన్నీ స్వల్ప వ్యవధిలోనే అమ్ముడుపోయాయి. అందువల్ల మరో 10,000 ప్రతులను ముద్రించడానికి భారత ప్రభుత్వం రెండవసారి సబ్సిడీ మంజూరు చేసింది. రెండవ ముద్రణ ప్రతులు మార్కెటులో తగ్గింపు ధరలకు లభించగలవు.

వార్తా పత్రికల సర్క్యులేషన్ తనిఖీ

1965 లో రు. 950 వేల ఆదాయం

న్యూఢిల్లీ, మార్చి 18

వార్తా పత్రికల సర్క్యులేషను తనిఖీ చేయడానికి కేంద్ర సమాచార బ్యూరో శాస్త్రీయ మంత్రాంగం పరిశీలకత్వం దాన్ని నియోగించడంవల్ల 1965 లో బాబాపు రు 950 వేల పొదుపు సాధ్యమయినదని ఈమంత్రాంగం వార్షిక నివేదికలో వెల్లడిచేయబడినది.

గత సంవత్సరం డిసెంబర్ ఆఖరు వరకు ఈ తనిఖీ బృందం 35 కేంద్రాలకువెళ్ళి 690 వార్తాపత్రికల సర్క్యులేషన్ తనిఖీచేసింది. 181 పత్రికల సర్క్యులేషన్ లెక్కలు లోపభూయిష్ఠమని తేలినవి. తత్ఫలితంగా ఈ పత్రికల సర్క్యులేషన్‌లో 588210 ప్రతులు తగ్గినవి.

---

35 లక్షల విలువచేసే నాల్గువేల బేళ్ల సేపుల్ పత్తి దగ్ధం

నాగ డారేయాస్ మిల్లులో అగ్ని ప్రమాదం

ఇందోర్, మార్చి 18

నిన్న ఇక్కడికి 60 మైళ్ల దూరానగల వాగడా అనుబోలగల వస్త్రాల మిల్లులోని గోదామునందు సంభవించిన అగ్నిప్రమాదంలో మంటలు అర్పడానికి, అరు ఫైరింజన్లు ఇందోర్, ఉజ్జయిని, కజ్రాడ్‌లనుండి పంపబడ్డాయి-

ఈ అగ్నిప్రమాదం గ్వాలియర్ రేయాన్ సిల్క్ మాన్యు ఫాక్చరింగ్ వీవింగ్ కంపెనీలో సంభవించింది- 35 లక్షల విలువచేసే నాలుగు వేల బేళ్ళ పేపుల్ పత్తి మంటల్లో మసిఅయింది- గోదామంతా ధ్వంసమైంది-

నేటి ఉదయం కూడా ఇంకా మంటలార్పబడుతూనే ఉన్నాయి-

ఇండియా-పాకిస్తాన్‌లకు సైనికసహాయపునరుద్ధరణ

ఇంకా ఏమీ నిర్ణయం జరుగలేదని అమెరికా విదేశాంగ మంత్రి రస్క్ తెలివిడి

వాషింగ్టన్, మార్చి 18

ఇండియా- పాకిస్తాన్‌లకు సైనిక సహాయం తిరిగి ప్రారంభించేవిషయమై ఎట్టి నిర్ణయమూ గైకొనబడలేదని అమెరికా స్టేట్ సెక్రటరీ డీన్‌రస్క్ గత రాత్రి ప్రకటించాడు.

ప్రెసిడెంట్ జాన్సన్ విదేశాలకు సహాయం నిమిత్తం 2400 మిలియన్ డాలర్ల కేటాయింపు అమోదాన్ని కోరాడు. జూలై 1 నుండి ప్రారంభమయ్యే అమెరికా ఆర్థికసంవత్సరంలో 917 మిలియన్ డాలర్లు సైనిక సహాయం నిమిత్తంకూడాజాన్సన్ కోరాడు. జాన్సన్ ప్రతిపాదనలను గత రాత్రి ప్రకటనలో రస్క్ ధృవపరిచాడు.

ఓహియో రాష్ట్రంనుండి ఎన్నికైన డెమోక్రాట్ సెనేటర్ వెనీహేస్ అమెరికా సైనిక సహాయాన్ని పొందడానికి అర్హమైన దేశాల జాబితాలో ఇండియా- పాకిస్తాన్‌లు ఉండడాన్ని ప్రస్తావించి ఆ రెండు దేశాలూ పరస్పరం ప్రతిఘటించుకొనేందుకు ఈ సైనిక సహాయం బహుమానమా అని ప్రశ్నించాడు.

అందుకు రస్క్ జవాబిస్తూ ఇండియా పాకిస్తాన్‌లకు సైనిక సహాయం మళ్ళీ ప్రారంభించే విషయమై ఎట్టి నిర్ణయమూ గైకొనబడలేదని అందుకు జాగ్రత్తగా పరిశీలన జరుపబడగలదని అన్నాడు. భారత ఉత్తర సరిహద్దులపై చైనా తెచ్చిన సమస్య ఒకటి ఉన్నదని పాకిస్తాన్‌కు కూడా సమస్యలున్నాయనీ ఇవన్నీ జరిపాంగంగా చర్చించే వీలులేదనీ రస్క్ అన్నాడు.

కవలపిల్లల ప్రసవాలు: రష్యాలో రికార్డు సృష్టించిన విశేషాలు

మాస్కో, మార్చి 18

ఒకసారి కవలపిల్లలనుగన్నతల్లి మరొకసారి కూడా కవలపిల్లలను కనవచ్చు. అంతేగాక ఒకే శాస్త్రంలో ఇంకా ఎక్కువమందికూడా కనడానికి అవకాశంవుంది. ప్రపంచంలోసంభవించే అనవాల స్థితివరణ లెక్కలు ఈ విషయాన్ని తెలియజేస్తున్నాయి.

ప్రపంచంలో సంభవించే అనవాలలో కవలపిల్లల పుట్టుకలు ఒక శాతము మాత్రమే పుట్టాయని అందరూ వేయబడుతోంది, ఒకే శాస్త్రంలో ముగ్గురు, నలుగురు పుట్టడం ఇంకా అరుదు.

ఒకేశాస్త్రంలో ఒకరినికంటే ఎక్కువ మందిని కనడంఅనేది డెన్మార్కు, స్వీడెన్, నార్వే, నెదర్లాండ్స్ దేశాలలో ఎక్కువతరచుగాసంభవిస్తున్నాయి బెల్జియం, కొలంబియా, పరాగ్వే దేశాలలో అలాంటి సంఘటనలు చాలా తక్కువగా జరుగుతున్నాయి.

కవలపిల్లలు జన్మించడానికి కారణాలేమిటో పూర్తిగా పరిశీలించబడకపోయినప్పటికీ చాలామందిశాస్త్రాలలో అది పారంపర్యలక్షణమని తెలుసుకొనబడింది. అందుకు వియన్నాలో మనకొక ఉదాహరణ దొరుకుతుంది- అక్కడ ఒక స్త్రీ 11 సార్లు ప్రసవించింది అందులో మూడుసార్లు కవలపిల్లలను ఆరుసార్లు ముగ్గురేసి పిల్లలను రెండుసార్లు నలుగురేసి పిల్లల చొప్పున మొత్తం 82 మందిని కన్నది-

రష్యాలో 18వ శతాబ్దపు చివరి భాగంలో ఒకరైతు మొదటి భార్యతో శాస్త్రంలో 4 గురిని, ఏడుసార్లు ముగ్గురేసిపిల్లలను, 16 సార్లు కవలపిల్లలను- మొత్తం 69 మందిని కన్నది ఆయన రెండవభార్యకూడా అలాగే రెండు శాస్త్రంలో ముగ్గురేసిచొప్పున ఆరు శాస్త్రంలో కవలలను కన్నది-

18వ శతాబ్దిలోనే కర్లోవ్ అనే మరొక రైతుకుగల ఇరువురు భార్యలూ ఇదే మాదిరిగా 72 మంది పిల్లలను కన్నారు-

---

పౌర సౌకర్యాల కల్పనకు ఇతోధిక శ్రద్ధ

హైదరాబాదు నగర కార్పొరేషన్‌కు బొంబాయి మేయర్ సలహా

హైదరాబాద్, మార్చి 18

హైదరాబాదు నగరం కీలక స్థానంలో ఉన్నది. ఇది దేశంలోని మిగతా ప్రధాన నగరాలకన్నా మిన్నగాలదు. ఇందుకై హైదరాబాదు మున్సిపాలిటీ నగరాభివృద్ధికి ఎక్కువ కృషిచేయవలెనని బొంబాయి మేయర్ ఎం. మాధవన్ పేర్కొన్నారు. దీనికి నగర మున్సిపల్ కార్పొరేషన్ పౌర సదుపాయాన్ని ఏర్పాటుచేసింది. ఏ మున్సిపాలిటీ అయినా ప్రజల వసతి సౌకర్యాల కల్పనకు ఎక్కువ శ్రద్ధవహించాలని బొంబాయి మున్సిపల్ కార్పొరేషన్ సాధించిన అదాయం రు. 61 కోట్లు ఉన్నా వైద్య కళాశాలలు ఆస్పత్రులను నిర్వహిస్తున్నా ఇంకా 20 వేల కుష్ఠు రోగులు 20 వేల భిక్షుకులకు అవాసాన్ని కల్పించాల్సి ఉన్నదని ప్రజలకు తగు సౌకర్యాలను కల్పించనిది పోషిస్తే నమాజాన్ని గూర్చి కేవలం మాటలు చెప్పినందువల్ల ప్రయోజనంలేదని శ్రీ మాధవన్ నొక్కిచెప్పారు. దీనికి హైదరాబాదు మేయర్ శ్రీమతి పరోమిని పుల్లారెడ్డి స్వాగతం చెప్పారు.

ఆయుర్వేద యూనానీ పట్టభద్రులు

గ్రామాలలో సేవచేయాలని ముఖ్యమంత్రి సలహా

హైదరాబాదు, మార్చి 18

వైద్య పట్టభద్రులు గ్రామాలకు వెళ్ళి అక్కడి ప్రజల సేవలియాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నిన్న సలహా ఇచ్చారు.

ఇండియన్ మెడిసిన్ లోక్లు ప్రత్యేక స్నాతకోత్సవంలో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ పై సలహా ఇచ్చారు. ఆరోగ్య శాఖా మంత్రి వైకోవరామ ప్రసాద్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ స్నాతకోత్సవ సందర్భంగా యూనానీ ఆయుర్వేద పట్టభద్రులు 800 డిప్లొమాలు తీసుకున్నారు దేశీయ వైద్య పద్ధతుల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇవ్వవలసినంతగా ప్రోత్సాహాన్ని ఇవ్వడంలేదని ఆలోపతి విధానంతీవ్రగతిన వ్యాపించిపోతున్నదని భారతీయ వైద్య విధానాలను అభివృద్ధి పరచనిది ఇది పూర్తిగా అడుగంటిపోయే ప్రమాదమున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. దేశీయ వైద్య విధానాలలో బాగా పరిశోధనలు జరుగవలని ఆలోపతి వనిచేయని వ్యాధులను గూడా ఇవి తుడుచుగలుగాలని కోరారు.

జలంధర్‌లో జనసంఘ నాయకుల అరెస్టు

జలంధర్, మార్చి 18

"డైలీ మిలాప్" మేనేజింగ్ ఎడిటర్ శ్రీ వీరేంద్ర, శాసన సభ్యుడు శ్రీ యాస్ ఈ ఉదయం మరో 5 గురుతోసహా అరెస్టు చేయబడ్డారు. ఈ ఉదయం మరో 5 గురుతోసహా అరెస్టు చేయబడ్డారు. భారత రక్షణ నిబంధనల్ని అనుసరించి ఈ అరెస్టులు జరిగాయి. అరెస్టయిన మిగతావారు జనసంఘ నాయకులు.

శస్త్ర చికిత్స లేకుండా 24 గంటలలో విశ్రాంతి పొందగలరు

ఒక వేళ మీరు చిన్న తనములో వెడుగా తిరిగినను, లేక వయస్సు చాటిన కారణముగా, బలహీనత గాను మరియు అనేక విధములుగా పౌష్టికరమైన మందులను తీసు కొనుట వలన రోగము నయము కాక విసుగు చెందిన యెడల ఈ దివిమే ప్రఖ్యాతి గాంచిన

డా॥ రాయ్ (గవర్నమెంట్ రిజిష్టర్డు) సెక్స్ స్పెషలిస్టు

చాల విధములైన గుప్తరోగము అను నయముచేసిన వారినికలిసికొని పోగొట్టుకొన్న శక్తిని, ఆరోగ్యమును, యౌవనమును, మరల 24 గంటలలో పొంది తమ జీవితమును, సుఖవంతము చేసుకొనుడు.

నరముల యొక్క బలహీనతకు ముందువలెనే కాక, విద్యుచ్ఛక్తి యంత్రముల వలన కూడ కాగుచేయబడును. దీని వలన అతిత్వరలో విశ్రాంతి పొందగలరు.

సంప్రదించు సమయము.... ఉ॥ 8 గం॥ నుండి 1 గం. సా॥ 4 గం॥ నుండి 9-30 గం॥

రాయ్ మెడికల్ హాల్

1వ అంతస్తు సెంట్రల్ మేరీస్‌రోడ్, మనోహర్‌టాకీసు సమీపమున

సికింద్రాబాద్.

పబ్లిక్ నియామకములు

దిగువ సుచాహించిన శాశ్వతాధిక పనులలో వాటికి ఎదురుగా పేర్కొన్న వేతనపు స్కేళ్ళలో నియామకమునకై డైరెక్టర్, ఆంధ్రప్రదేశ్ టెక్స్‌టుబుక్ ప్రెస్, మింట్ కాంపౌండ్, హైదరాబాదు -22 నే దరఖాస్తులు కోరబడుచున్నవి. ప్రస్తుతానికి యీ పదవులు శాశ్వతమైనవి. అయితే కొనసాగించవచ్చును.

1. కంపోజిటర్స్	80-2-90-3-120
2. అసిస్టెంట్ స్టిమేటర్స్	80-2-9 -3-120
3. అసిస్టెంట్ ఫైమ్‌కీపర్	70-3-100
4. మెషిన్ మైండర్ (బివెల్లింగ్)	80-2-90-3-120

విద్యాయోగ్యతలు, నిర్ణీత దరఖాస్తుల గురించిన వివరములు రిజిస్ట్రేషన్ ద్వారా పై వారి కార్యాలయంనుండి పొందవచ్చును. దరఖాస్తులు స్వీకరించే ఆఖరు తేది. 7-4-1969

(సం) ఎన్. నారాయణరావు
డైరెక్టర్.

4వ సంయుక్త వారం

అన్నపూర్ణావారి నవయుగ

ఆత్మగౌరవం

దీపక్ - హైదరాబాద్ * అజంతా - సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు 2-00, 5-45, 9-30

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి.

దీపక్ : ఉ॥ 11-00 నుండి మ॥ 1-00 గం. వరకు

అజంతా : ఆటల సమయములలో మాత్రమే.

మరియు శ్రీనివాస్ - వరంగల్

రాష్ట్రాలకు ఓవర్ డ్రాఫ్టులు రద్దు

కేంద్రం పద్ధతి ఆలోచిస్తున్నట్లు ఆర్థిక మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 18

రిజర్వు బ్యాంకునుండి రాష్ట్రాలకు ఓవర్ డ్రాఫ్టులు ఇక ఇవ్వకుండానిలు పుదల చేసేపద్ధతిని గురించి ఇప్పటి వరకూ తీసుకొన్న ఓవర్ డ్రాఫ్టుల్ని మూడునుండి ఐదేళ్ళలో రద్దు పరిచే పద్ధతిని గురించి కేంద్రము ఆలోచిస్తున్నదని కేంద్రార్థికమంత్రి శ్రీశచీంద్ర చౌదరి తెలియ జేశారు.

రాష్ట్రాలు అవి ఖర్చు చేయవలసిన మొత్తాలకన్న ఎక్కువ ఖర్చు చేస్తున్నాయి. ఈరోజు బడ్జెటులో మరింత సహేతుకత అనుసరింపబడింది- శాలా రాష్ట్రాల బడ్జెటుల్ని పరిశీలిస్తే 71 కోట్ల లోటు వస్తుందని అంచనా ఉంటే దాదాపు 86 కోట్లు కొత్త పన్నులద్వారా రాబట్టడానికి ఉద్దేశించడము కనిపిస్తున్నది అని శ్రీ శచీంద్ర చౌదరి పేర్కొన్నారు.

కేంద్ర బడ్జెటు సాధారణ చర్చకు జవాబిస్తూ కేంద్రార్థిక మంత్రి శ్రీ శచీంద్ర చౌదరి ఈ అంశాలు తెలియ జేశారు. చర్చ సందర్భముగా పలువురు సభ్యులు ప్రభుత్వ వ్యయాన్ని తగ్గించాలని కోరారు.

కేంద్ర ప్రభుత్వ పరిస్థితిని గురించి మాట్లాడుతూ శ్రీ శచీంద్ర చౌదరి నిబంధిలో 5 శాతము రిజెంటిమెంటును అమలు వరచడానికి తనకు మనస్సు ఒప్పడములేదని అందువల్ల లక్షా 25 వేల మంది ఉద్యోగాలు కోల్పోవారని అన్నారు.

శ్రీ చౌదరి తమ ప్రసంగములో కొత్త పన్నుల ప్రతిపాదనల్ని గట్టిగా సమర్థించారు- ప్రభుత్వ ఆర్థిక విధానపు విధానాంశాలను ఆయన వివరించారు- దేశములో ఉన్న అసలు పరిస్థితులాధారముగా ఉత్పత్తి లక్ష్యము దెబ్బ తినకుండా తనబడ్జెటు తయారు చేయబడిందని శ్రీ శచీంద్ర చౌదరి అన్నారు- ప్రయివేటు రంగములో అధికోత్పత్తి సహకారము లభించగల దని ఆయన కొత్త పరిశ్రమలు స్థాపించడానికి పెట్టుబడి లోపముగా ఉందన్న అభిప్రాయాన్ని ఖండించారు- విదేశీమారక ప్రదర్శనమే ప్రధానమైన ఇబ్బంది అని ఆయన పేర్కొన్నారు-

అమెరికా సంస్థతో కుదుర్చుకోబడిన ఫెర్టిలైజర్ ఒప్పందము వ్యవహారాన్ని శ్రీ శచీంద్రచౌదరి ఇలా వివరించారు- కొచారో ఉక్కుకర్మాగారపు యంత్రాలలో కొన్ని పబ్లిక్ ప్రయివేటు రంగాలలో మన దేశములోనే తయారు చేసుకో దలిచినందున కొచారో కర్మాగారపు ఖర్చుఅంచనా మొదటి అంచనా 600కోట్లకు మించిపోయిందని ఆయన అన్నారు- ప్రయివేటు, పబ్లిక్ రంగాల మధ్య ప్రభుత్వము విచక్షణ చూపడము లేదని ఉత్పత్తి అధిక్యానికి రెండు రంగాలూ ముఖ్యమేనని శ్రీ శచీంద్ర చౌదరి అన్నారు-

కేంద్రార్థికమంత్రి ప్రసంగిస్తుండగా ఆచార్య కృపలానీ, శ్రీ ఎన్. జి రంగా తరుచు అభ్యంతరాలు తెచ్చారు. శ్రీ చౌదరి గంటన్నర పేపు తమ జవాబు ప్రసంగము కొనసాగించారు.

1968లో కన్‌కార్డు విమానం తొలి ఆకాశయానం

1,450 మైళ్ళ వేగంతో పోగలదు

లండన్, మార్చి 18

బ్రిటన్, ఫ్రాన్స్ ఉమ్మడిగా నిర్మించుచున్న, గంటకు 1,450 మైళ్ళు పోయే విమానము మొదటి ఆకాశయానం 1968 ఫిబ్రవరి 28వ తారీకు తుందని ప్రకటితమైనది. మొదటి కన్‌కార్డు విమానము -001- ఫ్రాన్స్‌లోని టౌలౌజ్‌నుంచి మొదటి ఆకాశయానం ప్రారంభించుతుంది. ఆతరువాత 6 వారాలకు రెండవ కన్‌కార్డు విమానము బ్రిస్టల్ నుంచి మొదటి ఆకాశయానం చేస్తుంది మరి రెండు కన్‌కార్డు విమానాలు 1969లో ఆకాశయానంచేస్తవి ఆతర్వాత వీటి పరీక్షలు జరుగుతవి.

కన్‌కార్డు విమానము భాగాలు ఫ్రాన్సులోనూ, బ్రిటన్‌లోనూ తయారవుతున్నవి మొదటిసారి వీటన్నింటినీ ఈ సంవత్సరము ఆగస్టులో ఒకచోట చేర్చుతారు.

50 కన్‌కార్డు విమానాలను తయారుచేసి ఇవ్వవలసినదిగా ప్రపంచంలోని పెద్ద విమానయాన సంస్థలు ఇంత వరకూ కోరి ఉన్నవి ఒక్కొక్క కన్‌కార్డు విమానం ఖరీదు పౌ॥ 6,00,000 లు. 188 మంది దీంలో ప్రయాణము చేయవచ్చు. మధ్య లో ఆగకుండా 4,000 మైళ్ళ వరకూ ప్రయాణము చేస్తుంది. 60,000-62,000 అడుగుల ఎత్తున ఆకాశయానం చేయడానికి వీలుగా యీ విమానము నమూనాను తయారు చేశారు.

ఎక్కువ మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు

శాసనసభలో ప్రభుత్వ పథకంపై విద్యా మంత్రి వివరణ

హైదరాబాదు, మార్చి 18

ఎస్. ఎస్. ఎల్. సి. హెచ్ ఎస్. సి, హయ్యరు సెకండరీ మల్టిపర్పస్ పరీక్షలలో ఉన్నత స్థాయి లో మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు మెరిటు స్కాలరుషిప్పులివ్వడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్ణయించింది-ఇంతేకాకఉన్నతస్థాయి మార్కులు పాధించుకున్న విద్యార్థులు చదివిన పాఠశాలలకు ప్రత్యేక భవనాలకుపరికరాలకు గ్రాంట్లు కూడా ఇవ్వబడుతాయి-

పేదివిషయం రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎ బలరామిరెడ్డి శాసనసభ్యుల్నోత్తరాల సమయంలో తెలియజరిచారు.

ఈస్కాలరుషిప్పుల వివరాలు ఇవి: పి. యు సి. లో చేరేవారికి నెలకు రు100, వృత్తి కోర్సులలో చేరేవారికి రు.150 ఈ స్కాలరుషిప్పుల నిమిత్తం ఈసంవత్సరం బడ్జెటులో అక్షా24 వేలు కేటాయించబడ్డాయి. ఉన్నత స్థాయి మార్కులు పొందిన విద్యార్థుల్ని తయారుచేసిన పాఠశాలకు 25 వేల రూపాయల ప్రత్యేక గ్రాంటు ఇవ్వబడుతుంది.

వృత్తి కళాశాలలో ప్రవేశానికి గాను ప్రవేశ పరీక్షలు నిర్వహించేందుకు ఇకా ప్రభుత్వం నిర్ణయంగైకొనలేదని మరో ప్రశ్న కాయనజవాబిచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రత్యేక ఇంజనీరింగు యూనివర్సిటీ ఏర్పాటు పకు ప్రతిపాదన ఏమీ లేదని కూడా ఆయన చెప్పారు.

పాఠశాలకు అందజేయబడిన కేర్ సంస్థ నప్లయిల్ని దుర్వినియోగపరిచిన నేరంపై ఖమ్మంజిల్లా మధిరతాలూకా మోరుపల్లి హైస్కూలు హెడ్మాస్టరు అసిస్టెంటు చైర్మన్‌పై క్రమశిక్షణ చర్యలు గైకొనబడుతున్నట్లు కూడా విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డిమరో ప్రశ్నకు జవాబుగా చెప్పారు

మలేషియా ఆంధ్రులో తెలుగు భాష తెలుగు సారస్వతంపట్ల సువ్యాప్తమైన అభిరుచి కలిపించడానికి ఒక తెలుగు పండితుని పంపవలసిందిగా మలేషియా ఆంధ్ర సంఘం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరిందనీ ఇందుకు రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందనీఅసెంబ్లీలో సాంస్కృతిక వ్యవహారాలమంత్రి శ్రీ ఎం ఆర్. అప్పారావు తెలియజేశారు మలేషియాలో 40 ఆంధ్ర పాఠశాలలున్నందున ఒక్క పండితుడు సరిపోతాడా అని శ్రీ తెన్నేటి విశ్వనాథం ప్రశ్నించగా వారు కోరినది ఒక్కపండితునే అని మంత్రి జవాబిచ్చారు.

ఒరిస్సా శాసన సభ పొడిగింపు బిల్లు

లోకసభలో ప్రవేశపెట్టడానికి అనుమతి

న్యూఢిల్లీ, మార్చి 18

ఒరిస్సా ప్రస్తుత శాసనసభకాలాన్ని పొడిగిస్తూ బిల్లును నిన్న లోకసభలో ప్రవేశపెట్టలోయినప్పుడు ప్రతిపక్షాల వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ బిల్లు ప్రవేశపెట్టడానికి అనుమతిని న్యాయమంత్రి కోరినప్పుడు పాధారణ పద్ధతికన్న భిన్నంగా బిల్లుకు అనుమతి చేడుపై నే ఓటింగ్‌ను ప్రతిపక్షాలు కోరాయి నిమ్మట ఓటింగు గైకొనగా బిల్లు ప్రవేశపెట్టడానికి అనుకూలంగా 97 ఓట్లు, వ్యతిరేకంగా 88 ఓట్లు వచ్చాయి.

స్త్రీల బోగీల్లో కాలింగ్ బెల్ ఏర్పాటు

రాజ్యసభలో రైల్వేల ఉపమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 18

రైళ్ళలో ప్రయాణం చేస్తున్న సమయంలో స్త్రీలకు అత్యవసర సమయం కావలసి తరుణంలో ఆదుకు అనువుగా కొత్త సౌకర్యం కల్పిస్తున్నారు. కొన్ని ముఖ్యమైన రైళ్ళలోని స్త్రీల బోగీల్లో ఇందుకై ఒక మీట ఏర్పాటైంది. దాన్ని నొక్కితే గార్డుబోగీలో బెల్లు మోగుతుంది. పక్కనున్న మామూలు బోగీలో కూడా బెల్లు మోగుతుంది ఆ స్త్రీల బోగీ వెలుపల ఎరదీపం వెలుగుతుంది.

నిన్న రాజ్యసభలో రైల్వేలసహాయ మంత్రి డా॥ రామ్‌భాగ్ సింగ్ ఈ సమాచారం వెల్లడించారు.



హైదరాబాద్-ఎ

ఆదివారం మార్చి 20

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా. 7-15లలిత సంగీతం: బాలసర్వతి పి బి. శ్రీనివాస్, అమరావాణి 7-30 అమరవాణి 7-45 ఎఫ్ సి. పవర్: తుమీ 8-00 అం-వా. 8-15 సంకీర్తనము. 8-30 మరాటీ లోకలకు 9-00 వాతావరణ సూచన, 9-01 బ్రోచేవారెవరు 9-30 కన్నడ లోకలకు 10-00 వర్గం.

మ॥ 12-30 చిత్రజగత్ 1-00 రంగవల్లి 1-30 అం-వా, 1-40 హిం-వా. 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, 2-01 ఫాక్ సంగీత్ 2-10 ఉ-వా, 2-30 బాలకోదము 3-00 ఆత్మవంచన నాటిక రచన: బుచ్చిబాబు.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు, 5-35 విజయవాడ వలె 6-00 అం-వా 6-05 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ). 6-15 ప్రాంతీయ వార్తలు, 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు 7-00 తె-వా. 7-15 దీక్ష. 7-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 7-30సమస్యాపూరణం 7-45 క్రీడారంగ సమీక్ష 7-55 విరామ సంగీతం 8-00 అంగ్ల ప్రసంగం, 8-15 ఈరూపపు పాట: ఎమ్. శాంత 8-30 నగరవాణి 8-30 హైదరాబాద్ వి వలె, 8-45 పరిచయ పథకము 8-55 టాపిక్ ఫర్ టుడే 9-00 అం-వా. 9-15 ఉ-వా, 9-30 ప్రసంగం (ఉర్దూ), 9-40 లోకల ఉత్తరాలకు జవాబులు (ఉర్దూ). 9-45 నాటిక (ఉర్దూ). 10-15 ఎఫ్. సి- పవర్: తుమీ 10-30 అం-వా, 10-35 జవగణమన.

హైదరాబాద్-బి

49.02 మీ (612 కిలోసై)

8-00 హైదరాబాద్ ఎ వలె 8.30 సంగీతాన్నృతం ఎ-కె-సి- నటరాజన్: క్లారినెట్-

42.02 మీ (7140 కిలోసై)

(హైదరాబాదు మాత్రమే)

మ॥ 12-30 చిత్రజగత్ 2-10 ఎ-సి- వరంగల్ 2-20 హైదరాబాదు ఎ వలె-

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 5-30 హైదరాబాద్ ఎ వలె, 7-00 తె-వా, 7-15 హైదరాబాదు ఎ వలె. 8-30 చిత్రసీమ 8 45 హైదరాబాదు ఎ వలె.9-15 ఫోకస్, 9-30 కర్ణాటక సంగీత కచేరి 10.30 హైదరాదాబాదు ఎ వలె, 10-35 జవగణమన.

హైదరాబాదు-సి

245.9 మీ (1220 కిలోసై)

వివిధ భారతి

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 వందేమాతరం, 6-40 అం-వా, 6-45 భక్తిరంజని, 6-55 సూక్తి ముక్తావళి, 7-00 తె-వా, 7-15 ప్రాంతీయ 7-30 అమరవాణి సంస్కృత కావ్యాల్లో వసంతఋతు వర్ణన సమర్పణ: ఆలమూరు రుక్మిణి నాథశాస్త్రి 7-45 సుప్రసిద్ధ సంగీత 8.00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బొమ్మరిల్లు.

మ॥ 12-30 కోకిలసత్యవతి 1-00 రంగవల్లి 1-30 అం-వా, 1-40 హిం-వా, 1-50 తె-వా, 3-00 ఆత్మవంచన నాటిక.

సా॥ 5-30 స్థానిక ప్రకటనలు 5-35 శాస్త్రీయ రూపకం 5-50 వద్య పఠనం 6-00 అం-వా, 6-05 వాద్య బృందం, 6-15 ప్రాంతీయ వార్తలు. 6-25 ప్రస్తుతాంశము, 6-30 వ్యావసాయిక విషయాలు, 7-00 తె-వా, 7-15 దీక్ష, 7-25 ముఖ్య ప్రకటనలు విరామ సంగీతం, 7-30 పరసవిరోధిసమస్యాపూరణం 7-45 ఆంగ్ల ప్రసంగం 8-00 లోకల సత్యవతి 8-30 చిత్రతరంగిణి-ఫిల్మ్ సంగీతం 8-55 టాపిక్ ఫర్ టుడే. 9.00 అం-వా, 9-15 ఫోకస్, 9-30 ఎస్. సి- పి- జగన్నాధాచార్యులు ఎస్- పి- హెచ్- కృష్ణమాచార్యులు: వయోలిన్, డి- రామ మోహనరావు: మృదంగము 10-30 అం-వా, 10-35 జవగణమన.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్‌గంజ్ - హైదరాబాదు

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, మార్చి 18

మిరపకాయలు	280-00	300-00
ఉల్లిగడ్డ	2 -00	25-00
చింతపండు	90-00	150-00
నువ్వులు	150-00	180-00
కుసుమలు	103-00	110-00
ఆముదాలు	1 7-00	120-00
పేరుశనగపప్పు	133-00	145-00
ధనియాలు	250-00	245-00
ఎల్లిపాయలు	65-00	90-00
పసుపుగోల	100-00	1 2-00
పసుపుకాడి	112-00	117-00
ఉలవలు	63-00	66-00
శెనగలు	37-00	47-00
తయిదలు	68-00	70-00
కందులు పెద్ద	82-00	86-00
కందులు చిన్న	73-00	76-00
పెసళ్ళు	85-00	90-00
మినుములు	78-00	81-00
శనగలు	121-00	125-00
వత్తిగింజలు	62-00	64-00
మినుప పప్పు	100-00	102-00
పెసర పప్పు	116-00	118-00
కందిపప్పు పెద్ద	105-00	108-00
కందిపప్పు చిన్న	94-00	96-00
శనగపప్పు	92-00	98-00
బిపీ గోధుమలు	125-00	130-00
శర్బతీ ..	115-00	135-00
ఎర్రిపి ..	110-00	120-00
మక్కలు ..	116-00	120-00

4వ సంయుక్త వారం

ప్రాణ్యమైన పాటలతో నిండిన అత్యంత అనుమానాస్పదగాథా చిత్రం

దర్శన్స్:

ఏరాత్ ఫిర్ న ఆయేగి

(వయోజనులకు మాత్రమే)

తా॥ పృథ్వీరాజ్, షర్మిలాటాగూర్, శైలేష్‌కుమార్, ముంతాజ్, మధుమతి, హెలెన్.

దర్శకత్వం: బిజ్ సంగీతం: ఒ.పి.నయ్యర్

జమ్‌ఖుద్ మహల్

(ఏర్‌కండిషన్డు) హైదరాబాద్

ప్యారడైజ్

(ఏర్‌కండిషన్డు) సికింద్రాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

మరియు స్టేట్ హబీబ్

వరంగల్ నాందేడ్

-ఆగస్ట్ పిక్చర్స్ రిలీజ్

దేశంలో గైడెడ్ మిసైల్సు ఉత్పత్తి

ప్రాథమిక దశలో ఉన్నట్లు డాక్టరు భగవంతం వెల్లడి

కొత్త ఢిల్లీ, మార్చి 18

మనదేశములో చిన్నతరహా గైడెడ్ మిసైల్సు ఉత్పత్తి చేయబడుతున్నట్లు రక్షణశాఖ శాస్త్రీయ సలహాదారు డా॥ భగవంతం చెప్పారు.

ప్రెస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారు ఏర్పాటు చేసిన గోష్ఠిలో ప్రసంగిస్తూ మిసైల్స్ ఉత్పత్తిలో భారత దేశము కొంత అభివృద్ధిని సాధించిందని డా॥ భగవంతము అన్నారు. ఉత్పత్తి సాగించబడుతున్నదంటే, ఈ రంగములో రష్యా, అమెరికాల స్థాయిని భారతదేశము అందుకొన్నదని అర్థముగాదని అన్నారు.

23వ వారం

ఎన్. ఎన్. సిప్పీ వారి:

గుమ్నామ్

(అస్టుమన్ కలర్)

(వయోజనులకు మాత్రమే)

దర్శకత్వం: రాజానవాతే సంగీతం: శంకర్ జైకిషన్

నౌరంగ్ - హైదరాబాద్

ఆటలు: 3-30, 6-30, 9-30

చంద్రకాంత్ నాజ్

రాయ్‌చూర్ పర్భణి

రీగల్ - లాతూర్

-విజయ రిలీజ్

23వ సంయుక్త వారం

రీగల్ - బైరాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

రాహత్ నెహ్రూ

ముషీరాబాద్ గోలారం

ఆటలు: 1-45, 5-45, 9-30

ఎన్ ఎన్. ఎ సి. రిలీజ్

6వ సంయుక్త వారం

ఇంటర్వెల్‌లలో కూల్‌డ్రింక్సు అల్పాహారాలు అందుబాటులో ఉంచబడ్డవి!

కమల్ రాజేశ్వరి

హైదరాబాద్ సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

ఆఖరి 4 రోజులు మాత్రమే

రాజలక్ష్మి ప్రొడక్షన్స్:

వీరాభిమన్యు

(తెలుగు)

సాగర్

హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-00, 9-30

4 రోజులు మాత్రమే

శ్రీ ప్రొడక్షన్స్:

శాంతినివాసము

(కొత్త ప్రింటు. తెలుగు)

తా: వాగేశ్వరరావు, రాజమల్లేశ్వర, శాంతారావు

అలంకార్ - సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30

4 రోజులు మాత్రమే

రాజశ్రీ ప్రొడక్షన్స్:

జయం మనదే

(తెలుగు)

ప్రభాత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు:

2-30, 6-00, 9-30

6వ సంయుక్త వారం

డీలక్స్ ఫిల్మ్స్: * దేవర్ *

తా: ధర్మేంద్ర, షర్మిలాటాగూర్, శశికళ, దేవవర్మ, ధుమల్, సులోచన.

సంగీతం: రోషన్ నిర్మాత, దర్శకుడు: మోహన్ సేగల్

అశోక్ ఆషా నటరాజ్

హైదరాబాద్ శాలిబండ, హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

మరియు గుల్జార్ గుల్జార్ సింధ్ ఫెరోజ్ మహల్

వరంగల్ ఎమ్. వీధర్ లాతూర్ వర్ధిణి

-మూవీస్ (ప్రయివేట్) లిమిటెడ్ రిలీజ్

25వ రజతోత్సవ వారం!

బసంత్ - హైదరాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 6-00, 9-30

బి. ఆర్. ఛోప్రా వారి అత్యుత్తమ కళాఖండం

బి. ఆర్. ఫిలిమ్స్: వక్త (ఈస్టుమన్‌కలర్)

తా: సునీల్‌దత్, సాధన, రాజ్‌కుమార్, శర్మిలాటాగూర్, శశికపూర్, శశికళ.

మరియు 9వ వారం: ముకరం-జాన్సా

8వ వారం: లక్ష్మి-గుల్బర్గా 8వ వారం: అశోక్-నిజామాబాద్

ప్రేక్షకులకు గమనిక

బసంత్ టాకీసులో 20-3-66 రేపు 3 ఆటల లోను స్టేజిపైన ప్రొడ్యూసర్ బి. ఆర్. ఛోప్రా, దర్శకుడు: యాస్ ఛోప్రా, సంగీత దర్శకుడు: రవి, ఫొటోగ్రాఫర్: ధర్మేంద్ర. నటీనటులు: రాజ్‌కుమార్, శశికపూర్, శర్మిలాటాగూర్, శశికళ, మన్‌మోహన్ కృష్ణ, బాలరాజ్ సహనీలు కనువించెదరు.

—మూవీస్ (పైవేట్) లిమిటెడ్ రిలీజ్

నేడే చూడండి నేడే చూడండి

విజయవంతమైన 10వ సంయుక్త వారం

శ్రీ అనురాధా ప్రొడక్షన్స్ వారి

పలాటి యుద్ధము

దాసునాడు S. రాజేశ్వరరావు

తా: ఎన్.టి. రామారావు, భానుమతి, కాంతారావు, అంజలి, గుమ్మడి, హరనాథ్, జమున, బాలయ్య, రాజనాల, వాసంతి, ప్రభాకరరెడ్డి, ముక్కామల, ఎల్. విజయలక్ష్మి.

ప్యాలెస్ * అంజలి

హైదరాబాద్ సికింద్రాబాద్

ప్రతిరోజూ 3 ఆటలు: 2-15, 6-00, 9-30

లక్ష్మి వరంగల్ పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్

—పా రిలీజ్

ఉగాది ఆకర్షణ

23-3-66 బుధవారం ఉ॥ 11-00 గంటలకు విడుదల

అత్యుత్తమమైన కథానంవిధానంతో సమర్పించుచున్న మహోజ్జ్వల పౌరాణిక చిత్రం

రాజ్యం ప్రొడక్షన్స్ కాళిదాసు శకుంతల తెలుగు

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం దర్శకుడు: కె. కామేశ్వరరావు సంగీతం: ఘంటసాల సంభాషణలు: సముద్రాల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ, నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, గీతాంజలి, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ * సాగర్ * రాజేశ్వర్

హైదరాబాద్ హైదరాబాద్ సికింద్రాబాద్

మార్చి 28 నుండి 27 వరకు రోజూ 4 ఆటలు: ఉ॥ 11.00, 2.30, 6.00, 9-30

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ రమేష్-నిజామాబాద్

Eidted printed and published by N. Narothama Reddy M. A. for theGolkonda publications, Ltd At Golkonda printing prese Hyderabad(A.p.)

"చేనేతవారుతమ జీవనోపాధికై ఇతర వృత్తుల నవలంబించాలి"

హైద్రాబాదు నగర చేనేత కార్మిక మహాసభలో నాయకుల సలహా

హైదరాబాదు, మార్చి 18

ఇటీవల శార్వాన్ అర్యసమాజ మందిరము ఎదుట త్రివర్ణ పతాకావిష్కరణ నగర చేనేత మహాసభ సందర్భంగా హైద్రాబాదుగుమాస్తాల సంఘ సలహాదారు శ్రీ టి. పద్మాచారిగారి ద్వారా జరిగింది. శ్రీ వారిగారు త్రివర్ణ పతాకము యొక్క ప్రాముఖ్యం మరియు చేనేత వారిలో ఐక్యతయున్న ప్రభుత్వము యొక్క చట్టాలను అమలులో పెట్టించు హక్కులనుసాధించవచ్చునన్నారు.

ఆ తర్వాత ప్రతినిధులమహాసభ శ్రీ కె-కిషోర్ దత్తుగారి అధ్యక్షతన జరిగింది- వారు సంఘ నిర్మాణమునకు మాస్టరు వీవర్లు ఆటంకములు కల్పించిన దానిని రిజిష్టరీ చేయించి చేనేతవారి హక్కులను సాధించుటకు చేస్తున్న కృషిని వివరించారు. ప్రతినిధులకు శ్రీ డి వెంకటేశం వివేదికనందచేస్తూ స్వాగతము తెలిపారు.

సంఘ ముఖ్యఉపాధ్యక్షులు శ్రీ పి-వాసుదేవు ప్రసంగిస్తూ చేనేత వారు కూడా తమ యజమానులవద్ద సంవత్సరముల తరబడి యుండి తమ పనిని విశ్వాసముతో లేకుండా చేస్తున్న పాప్పు అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు అక్టు అమలులో రాగలదు. చేనేతవారు ఐక్యత సాధించాలని అన్నారు-

సాయంకాలము 5 గంటలకు కార్వాను లో చౌరాస్తా నుండి ఊరేగింపులో జంట నగరాలకు సంబంధించిన అన్ని ప్రాంతాల నుండి చేనేత కార్మికులు 500 మంది విచ్చేశారు-

ఈ సభకు ప్రముఖ చేనేతనాయకులు శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అధ్యక్షత వహించారు- శ్రీ డి. వెంకటేశంగారు అతిథులను పుష్పమాలాలంకృతులను చేశారు- ప్రారంభమున శ్రీ కిషోర్ దత్తుగారు అధ్యక్షుల వారికి తదితర అతిథులకు, కార్మికులకు స్వాగతము తెలుపుతు సంఘ నిర్మాణమును గూర్చి జరిగిన అవస్థలు వివరిస్తు అందరిలో ఐక్యత కలిగియున్న కార్మికుల హక్కుల సాధనకయి యున్న చట్ట రీత్యా అమలు చేయుటకు సర్వ విధముల కృషి చేయగలమని హామీ యిచ్చారు-

హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ అధ్యక్షులు శ్రీ పంతం పాపయ్యగారు ప్రసంగిస్తు శార్వానులో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసి మాస్టరు వీవర్లు చేనేత కార్మికులకు ఎనలేని సహాయపడి కల్పించారు- పూర్వము నుంచి కూడ చేనేత పారిశ్రామికుడు ఎలా మోసగింపబడుతున్నాడో ఉదాహరణముల ద్వారా వివరించారు- మాస్టరు వీవర్లు ప్రస్తుతం రోజు రోజుకు పెరిగిపోతున్న అహారధరలను తట్టుకో లేకుండా వస్తులు పుంటున్న చేనేత కార్మికులకు కూళ్ళు పెంచి సహాయము చేయాలన్నారు- చేనేత కార్మికులు సహకార సంఘాల ద్వారా బలపడవచ్చునన్నారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ ప్రస్తుతం మన ఆంధ్ర ప్రదేశ్‌లో 5 లక్షల మగ్గములు నాటపయి ఆధారపడినవారు 35 లక్షల ప్రజలయినా యుంటారు- ఇక ముదుయీవృత్తి చేనేత పారిశ్రామికునకు జీవనోపాధి కల్పించజాలదు- కాబట్టి తమ పిల్లలకు చదువులు నేర్పుకొనియైన- ఇతర కార్ఖానాలలో చేరియైన చేపే ఇతర ఉద్యోగాలలో, వృత్తులలో, వృత్తులలో చేర్చాలన్నారు- నగరమున విద్యా సౌకర్యము లున్నవి- పద్మశాలి హాస్టల్‌వల్ల విద్యార్థులు పరిశిగ ఉన్నత విద్యల నభ్యసించి ఉన్నత పదవులను అలంకరించారో వివరించారు

దరిద్రదశలో యున్న చేనేత వారు సంతాన నిరోధాకయికూడ పాటు పడాలి- అధిక సంతానము యీ రోజులలో దరిద్రానికి కారణమని నిదర్శనల ద్వారా వివరించారు.

చేనేతకార్మికులు మాస్టరువీవర్లు నెలకొకతూరియైన కలిసి సమావేశము తమ సమస్యలను, చేనేత నాయకుల ఎదుట పరిష్కరించుకోవాలి- కాని కోర్టులకు వెళ్ళకూడదని సలహా ఇచ్చారు. ఐక్యతతో కలిసిమెలిసి పని చేయాలన్నారు.

శ్రీ అద్దెల్లి తుల్జారాం, శ్రీ మహేంద్రశాస్త్రిగారలు కార్మికుల ఐక్యతకయి కృషి చేయాలని కోరారు. శ్రీ పి. వాసుదేవ్‌గారి అధ్యక్షతలో శ్రీ డి. వెంకటేశము గారు తీర్మానము చదివినారు-

డి-వెంకటేశం, ప్రధాన కార్యదర్శిగారి ధన్యవాదములతోసమాప్తమయినది.

....

హెచ్. ఎస్.సి. పరీక్షలు

మార్చి 8వ తేదీ పత్రాల పరీక్ష ఏప్రిల్ 1 కు మార్పు

హైదరాబాద్, మార్చి 18

రాష్ట్రవ్యాప్తముగా ఎస్-టి-టి-ల సంఘాలు ఈనెల 28వ పరిమాని చేయనున్నందున హెచ్-ఎస్-సి-తెలంగాణా హెచ్. ఎస్- సి- (మల్టిపర్పస్ తెలంగాణా) టి-ఎస్-ఎల్-సి- పరీక్ష తేదీలలో మార్పులు అవసరమైనాయి మార్చి 28 సోమవారము జరుగవలసిన హెచ్-ఎస్-సి-(తెలంగాణా) ఇంగ్లీష్ మొదటి రెండవ పత్రాల పరీక్ష ఏప్రిల్ 11వ తేదీ సోమవారము జరుగుతుంది- ఆనాడు ఉదయం 10 గంటల 12-30వరకు మొదటి ప్రశ్నపత్రము పగలు 2గంటల నుండి 4-30 వరకు రెండవ ప్రశ్నపత్రము పరీక్షఉంటుంది. 29 మార్చి నుండి 9 ఏప్రిల్ వరకు జరిగే పరీక్షల కార్యక్రమములో ఎట్టి మార్పు ఉండలేదు.

హెచ్-ఎస్-సి-/మల్టిపర్పస్ తెలంగాణా) ప్రథమ భాష పత్రాలు 1, 2 పరీక్షలు మార్చి 28వ గాక ఏప్రిల్ 18వ పైన నూరించిన వేళ్ళలో జరుగుతాయి- మిగతా తేదీల పరీక్షల కార్యక్రమములో మార్పు ఉండదు- ప్రాక్టికల్ పరీక్షలు ఇదివరకు ప్రకటించిన తేదీలోనాక ఏప్రిల్ 18నుండి జరుగుతాయి-

శారదానికేతనం కార్యక్రమం

"తప్పువాది" నాటక ప్రదర్శన

హైదరాబాదు, మార్చి18

రాజధానిలో సాహిత్య, నాటక రంగాలలో ఇతోధిక కృషిచేస్తున్న "శ్రీశారదా నికేతనం"వారు ఇటీవల రవీంద్ర భారతిలో 'తప్పువాది' అనే నాటకాన్ని ప్రదర్శించి రసజ్ఞుల ప్రశంశలనందుకొన్నారు.

ఔత్సాహిక నటబృందం రవీంద్ర భారతిలో ప్రదర్శన యిచ్చాలంటే ఎంతసహనం వహించాలో ఈ నికేతనమువారి ద్వారా పూర్తిగా తెలుసుకోవచ్చును, వీరు మొదట ఈనాటకాన్ని ఈనెల 7వ తేదీన వెయ్యడానికి అన్ని ఏర్పాట్లు చేసుకొన్నారు. కాని చివరకు ప్రత్యేక కార్యక్రమం తటస్థపడడంతో రవీంద్రభారతిఅధికారులు దీన్ని 9వ తేదీకి మార్చారు వారే తిరిగి 12వ తేదీ నిర్ణయించారు, అన్నిటికీ ఓర్చి శ్రీశారదానికేతనం సభ్యులు నాటకాన్ని జయప్రదంగా ప్రదర్శించారు.

ఈనాటి సమాజంలో ధనికవర్గాలు తమ పలుకుబడిని వినియోగించుకొని ప్రజలను వివిధంగా నష్టపర్చటానికి గురిచేస్తున్నారో రచయిత శ్రీ దర్శాజీ ఈ నాటకంలో మంచి నేర్పుతోచిత్రించారు. పాత్ర పోషణ, సంభాషణలు బాగున్నాయి, నటీనటులంతా తమ పాత్రలను అర్థం చేసుకొని ఎంతో ఉత్సాహంతో నటించారు. ప్రధాన పాత్రధారి శ్రీ పెద్దబ్బాయి పేక్షకులను ఒప్పించగలిగారు, గంగులుగా నటించిన శ్రీకొండూరి వంతులుగా నటించిన పి. పుల్లయ్య ప్రత్యేక మన్నలకు పాత్రులయ్యారు. నాయిక పాత్రధారిణి శ్రీమతి మీనాకుమారి నటనచక్కగావుంది, శ్రీయుతులు అభిమన్యు, వెంకట్రాజు హరనాథ్‌బాబు ప్రభృతులు కూడా నాటక విజయానికి యితోధికంగా తోడ్పడ్డారు.

×....

సాయుధ ఘర్షణలో ఇండియాకు అయిన వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 18

గత సెప్టెంబర్‌లో జరిగిన ఇండియా, పాకిస్తాన్ సాయుధ ఘర్షణలో భారత దేశానికి నష్టపడినసామగ్రినికొనుగోలుకొనిరు- 50 కోట్ల మేరకు ఖర్చయింది. ఇదిగాక పొరబాటున ప్రాణాలుకోల్పోగా నష్టం వేరేగ వేడుపిడుదలయిన రక్షణ మంత్రాంగం వార్షికనివేదికలో ఈ సమాచారం వెల్లడిఅయినది

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న విద్యాసౌకర్యాలు

కల్పనకు నాల్గవప్రణాళికలో రు. 240 లక్షలు

న్యూఢిల్లీ, మార్చి 18

నాల్గవ ప్రణాళికాకాలంలో గ్రామీణప్రాంతాలలో వున్నత విద్యా సౌకర్యాల కల్పనకు కేంద్రం రు.240 లక్షల ప్రత్యేకించగలదని తెలుస్తున్నది.

గ్రామీణప్రాంతాలలో ఉన్నతవిద్యా విస్తరణకు సంబంధించిన స్కీములు రేపు జరుగనున్న దీనికి సంబంధించిన జాతీయ సమితిసమావేశంలో రూపొందింపబడుతవి ఈసమావేశానికి కేంద్ర విద్యామంత్రి శ్రీచాగ్లా అధ్యక్షత వహిస్తారు.

పోలీసు కేంద్రంపై సాయుధనాగుల దాడి

ఇంఫాల్ మార్చి 18

తుడిపూర్‌లోని జిరిబమ్ సబ్ డివిజన్ గల జిరిమాట్‌కు 2 మైళ్ళదూరంలో ఉన్న బోరోబెక్రా పోలీసు కేంద్రంపై ఈనెల 16వ తేదీరాత్రి దాదాపు వందమంది నాగాలు తేలికరకంపేషిన్ గన్‌లు ఇతర ఆటోమేటిక్ ఆయుధాలతో దాడిచేశారు. దాదాపు రెండు గంటల తర్వాత పోలీసుసిబ్బంది ఉదాడిని తిప్పికొట్టారు, వారులు వరిసర అడవుల్లోకి పారిపోయారు. పోలీసులవైపు ఎట్టినష్టం కలుగలేదు.

పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్

న్యూఢిల్లీ, మార్చి 18

భారత ప్రభుత్వంతో సంప్రదింపుల నిమిత్తం పాకిస్తాన్‌లోని భారత హైకమీషనర్ కేవల్ సింగ్ నేటి మధ్యాహ్నము ఇక్కడికి వచ్చారు.

టి-ఎస్‌సిఎల్-సి- పరీక్షలు మార్చి 28నుండి జరుగు మార్చి 29 నుండి ప్రారంభమై ఏప్రిల్ 1 వరకు జరుగుతాయి- మార్చి 31వ వరకు జరుగవు-

సూబాపై సంప్రదింపులకు ఆహ్వానం

అమృతసర్, మార్చి 18

పంజాబీసుబా సమస్యపై రేపు ఢిల్లీలో సంప్రదించడానికి కేంద్ర హోంమంత్రి శ్రీ జి. ఎల్. నందా పంజాబ్ జనసంఘ అధ్యక్షులు డా॥ బల్దేవ్‌సింగ్ ఇద్దరు జనసంఘ నాయకులను ఆహ్వానించారు-

శ్రీ బల్దేవ్ ప్రకాశ్‌తోపాటు ఢిల్లీకి కేశవచందర్ ప్రకాశ్ లాల్ ఎం.ఎల్-సి-కెళ్ళగలరు-

---

మరుగుజ్జులు పొడుగు ఎదగడానికి హార్మోనులు

మాస్కో, మార్చి 18

పిట్యూటరీ గ్రంధులు సరిగా పనిచేయక పోవడంమూలంగా ఎదగకుండా మరుగుజ్జులుగా వున్నవారికి ఉపయోగిత హార్మోనులనిచ్చి చికిత్స చేస్తే చాలామంది పొడుగుఎదిగారు. ముఖ్యంగా ఆలాంటిపిల్లలు మామూలు మనుష్యులంత పొడుగు అయ్యారు.

ఈ చికిత్స, మాస్కోలోని ప్రయోగాత్మకఎండోక్రిన్ సంస్థలో జరుపబడింది ఎండోక్రిన్ గ్రంధులు సరిగా పనిచేయకపోవడం మూలముగా సంభవించే అన్నిరకాల వ్యాధులకు చికిత్సా పద్ధతులేమిటో ఆసంస్థ పరిశోధించుతోంది. ఇప్పుడా సంస్థ, పిట్యూటరీ గ్రంధి సరిగా పనిచేయక పోయినందువల్ల సంభవించే మరుగుజ్జు తనంమీద దండయాత్ర నారంభించింది.

మనిషి ఎదగడానికి తోడ్పడే హార్మోను శరీరములో తక్కువగా ఉన్నందువల్ల మరుగుజ్జు తనము సంభవిస్తుంది- అంతువలలో ఉండే ఆహార్మోనును మనుష్యులకు ఉపయోగించకూడదు- మనుష్యులలో ఉండే పెరుగుదల హార్మోనునె మరియొక మనిషికి ఉపయోగించాలి కాని మరుగుజ్జు మనిషికి పూర్తి చికిత్స జరగాలంటే దాదాపు 150 పిట్యూటరీ గ్రంధులు అవసరమవుతాయి- ఆ గ్రంధులు ఆరోగ్యవంతులుగా ఉండి ఆకస్మిక మరణాలకు గురి అయినవారి శరీరాలను డిసెక్షనాలి- అందుచేత ఆమాదిరి చికిత్సా లాభములేదు-

అందుకు వేరేమార్గము కనుగొనబడింది- పెక్సు హార్మోనులు శరీరములోని మాంసకృత్తుల సంయోగాన్ని పెంపొందింప జేస్తాయని మనకు తెలుసు- మనిషి పెరగడానికి ఈ సంయోగక్రియ చాలా ముఖ్యము-

అందుచేత పైనం తాలూకు చికిత్సాలయములో పనిచేసేవారు పురుషుని శరీరములోని పెక్సు హార్మోనుల

పత్రిక ప్రదానోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 18

న్యూఢిల్లీలోని విమానదళ కేంద్రం వద్ద ఈనెల 19వ తేదీన జరిగే పత్రిక ప్రదానోత్సవ సందర్భంలో విమానదళ విభ్రాంతి ప్రధాన ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జున్‌సింగ్ విమానదళసిబ్బందికి శివ తరగతి విశిష్ట సేవ పతకాలనూ వాయుసేన పతకాలనూ బహూకరిస్తారు. ఈ సందర్భంలో విమాన విన్యాసము కూడా జరుగుతుంది.

నుండి సంపర్క సంబంధమైన లక్షణాలను తొలగించినట్లయితే వాటిరసాయనిక నిర్మాణం మారిపోతుందని, అదింకేవలం మనిషి ఎదగడానికి మాత్రమే సహాయపడతాయని తెలుసుకున్నారు. మరుగుజ్జులకు అలాంటి హార్మోనులతో చికిత్స చేయాలని నిర్ణయించారు.

పార్లమెంటరీ కమిటీ రిపోర్టుపై ఫతేసింగ్ హర్షం

అమృతసర్, మార్చి 18

పంజాబీ సూబాపై పార్లమెంటరీ ఉప సంఘం అందజేసిన నివేదికపై సంత్ ఫతేసింగ్ వ్యాఖ్యానిస్తూ పరియయిన మార్గంలో సముచితమైన చర్య అని అన్నారు.

పంజాబీ ప్రజల అభిప్రాయాన్ని కేంద్ర ప్రభుత్వం తుట్టకుండుటకు ప్రయత్నించినదని పూర్తి చేయనున్నదని అన్నారు.

కార్యదర్శి కార్యాలయం

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

తేది: 18-3-1966

హైద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వారిచే చేయబడిన సమీకరణమును దారుసఫా కార్పొరేషన్ హాలులో 24-3-66 గురువారం 25-3-66 శుక్రవారం సా॥ 3-00 గంటలకు జరుపబడును.

ఎజెండా నెం. 10 తేది: 19-11-1965 లోని 26 నుండి 39, 42 నుండి 63 మరియు 65 అంశములు.

ఎజెండా నెం. 11 తేది 26-11-65 లోని 36 అంశములు.

కార్యదర్శి

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, నిజామాబాద్

ప్రకటన

1966-67 సంవత్సరానికి పెట్రోల్, డీసెల్, ఆయిల్స్ మొదలగువాటి సరఫరాకై వ చెండర్లు 28-3-66 లోపు దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను. గడువుతేదీ తరువాత వచ్చే టెండర్లు పరిశీలించబడవు. వస్తువుల వివరములను పనిరోజులలో ఆఫీసువేళలలో చూడవచ్చును.

(వి. నాగభూషణరావు)
కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్
మున్సిపల్ కౌన్సిల్, నిజామాబాద్

మున్సిపల్ కౌన్సిల్ కార్యాలయం, నిజామాబాద్

ప్రకటన

1966-67 సంవత్సరానికి ఫారములు, రిజిష్టర్లు, స్టేషనరీ సరఫరాకు టెండర్లు 28-3-66 లోపు దిగువ సంతకం చేసినవారికి అందజేయవలెను. గడువుతేదీ తరువాత వచ్చే టెండర్లు పరిశీలించబడవు. కావలసిన ఫారములు రిజిష్టర్లు స్టేషనరీల వివరములు, పనిరోజులలో ఆఫీసు వేళలలో చూడవచ్చును

(వి. నాగభూషణరావు)
కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్.
మున్సిపల్ కౌన్సిల్, నిజామాబాద్

నేటి రాత్రి నేటి రాత్రి

వేలాది ప్రజలు చూచియున్నారు, మరియు వేలాది ప్రజలు చూచుటకై వరుసలో వున్నారు.

శ్రావ్యమైన సంగీతం, వినోదంతో ఉల్లాసాన్నిచ్చే ఉత్తమ చిత్రం

కల్పనా లోక్స్:

కాజల్ (ఈస్టుమన్ కలర్)

తా: మీనాకుమారి, రాజ్‌కుమార్, ధర్మేంద్ర, పద్మిని, శైలేన్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, తివారి, ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి దర్శకత్వం: రామ్మహేశ్వరి

సంగీతం: రవి పాటలు: సాహిర్

లిబర్టీ హైదరాబాద్ ప్రకాశ్ (మంగల్‌హాట్), హైదరాబాద్ మినర్వా సికింద్రాబాద్

నేడు, రేపు 4 ఆటలు: 11-30, 3-00, 6-15, 9.30.

ముందుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

కాంప్లిమెంటరీలు పూర్తిగా రద్దు చేయబడినవి

—హేమ ఫిలిమ్ ఎక్స్ఛేంజి (తెంగుబూర్) రవలక్ష్మీపిక్చర్స్ ద్వారా రిలీజ్